
నూతన కలెక్టర్‌ను కలిసిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన ప్రావిణ్య రెడ్డి ని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా నాయకులు సింగారపు బాబు ఆధ్వర్యంలో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట గోవింద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 15 మార్చి 2023



భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్



నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి దేవస్థానాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రావీణ్య మంగళవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఈవో శేషు భారతి, ప్రధానఅర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షణ విజయ్ కుమార్ సిబ్బంది కె హరినాథ్ ఏ కష్ణ, అశోక్, సిహెచ్ శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్



నవతెలంగాణ-వరంగల్

వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంఎయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ తో కలసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్ లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు ఇలాంటి మంచి నీటికొరత లేకుండా మున్సిపాలిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టడంతో పాటు సక్రమంగా నీటిసరఫరా జరిగేలా చూడాలన్నారు. నర్సరీలలో గ్రీన్‌షేడ్స్ ఏర్పాటు చేయాలని మొక్కలకు తగినంత నీటిని అందించాలన్నారు. మహానగరానికి ప్రత్యేకంగా రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్‌ను నియమించామని నీటి సరఫరాలో గల లోపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటి సమస్యలను అధిగమించాలని ఆదేశించారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో అన్ని మున్సిపాలిటీలు కనీసం 95 శాతం లక్ష్యంగా పన్నులు వసూలు చేయాలన్నారు. రాష్ట్రంలోనిఅన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లలో వీధికుక్కల దాడుల పట్ల చిన్న పిల్లలు, ప్రజలను అప్రమత్తం చేయ డాని కి తగు చర్యలు చేపట్టాలని, ఇందుకోసం పాఠశాల ల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేసవి కాలంలో కుక్కలకు సరియైన సమయానికి నీరు లభించ కపోతే తీవ్రమైన ఒత్తిడి కిగురై ప్రజలపై దాడులకు దిగే అవకాశం ఉన్నందున జీడబ్ల్యుఎంసీ, మున్సిపాలిటీల్లో ఎన్‌జీఓల సహకారంతో నగరంలోని ప్రధానకూడళ్ళ వద్ద నీటి తొట్టెలు ఏర్పాటు చేసి నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు.బస్తీదవాఖాన ఏర్పాట్లను వేగవంతం చేయాలని, స్వచ్ఛ సర్వేక్షన్‌లో సూచించిన పారా మీటర్స్‌పై ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. హరితహారం నిర్వహణ కోసం ఇప్పటినుండే సంసిద్ధమవుతూ నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలో మొక్కలు పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కమిషనర్ రవీందర్, డిప్యూటీ కమిషనర్ అనిసర్ రషీద్, ఎస్ఈలు కే.రావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌ఓ డాక్టర్‌రాజేష్,సిహెచ్‌ఓ శ్రీనివాసరావు,డీసీ జోనా, ఉసిపి ప్రకాష్‌రెడ్డి, ఈఈ సంజయ్‌లు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యత ఉపాధ్యాయులదే





విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన

నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిలో నైతిక విలువలు పెంపొందించేలా వారి భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యత ఉపాధ్యాయులదే అని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హల్‌లో మన ఊరు-మన బడి పథకం విద్యాశాఖ డైరెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి స్పెషల్ అధికారులు,విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టిందని చెప్పారు. 'మన ఊరు మనబడి' అనే బృహత్తర కార్యక్రమం ద్వారా అన్నిరకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక విద్యాలయాలుగా తీర్చిదిద్దాలని విద్యాశాఖా అధికారులకు సూచించారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ పాఠశాలల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రధానంగా ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాంశాలలను శుభ్రంగా ఉంచి విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించారని చెప్పారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతోపాటూ విద్యార్థులు ఆచరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెనుకబడిన ఉన్న పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 12రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. ఈ పనులన్నింటిని సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని విద్యాశాఖ అధికారులను ఆమె ఆదేశించారుప్రతి విద్యార్థి సక్రమంగా చదవడం, రాయడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. మన ఊరు-మన బడి పనులను ఏప్రిల్15 వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ జిల్లా కలెక్టర్ సంధ్యారాణి, ఆర్‌జేడి సత్యనారాయణ,డీఈవో అబ్దుల్ హై, అధికారులు సత్యనారాయణరెడ్డి, జగదీశ్వర్, మాధవిలత, స్పెషల్ అధికారులు,ఎంఈవోలు, ఏపీవో, ఇంజనీరింగ్ విభాగం ఏఈ, డీఈలు,స్కూల్ హెచ్‌ఎంలు తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాక్టిసింగ్ పాఠశాల సందర్శన

ప్రభుత్వ ప్రాక్టిసింగ్ పాఠశాల బోధన భేషుగ్గా ఉంది అని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ దేవసేన అన్నారు. మంగళవారం తొలిమెట్టు, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా హనుమకొండ లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టిసింగ్ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలను విద్యా శాఖ కమిషనర్ దేవసేన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలసి పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లల క్రమశిక్షణ చూసి,వారి మధ్యాహ్న భోజనం చేసే విధానాన్ని చూసి మెచ్చుకుని వారితో కలిసి మధ్యాహ్నభోజనం చేసి పిల్లలతో ఆనందంగా రెండు గంటల పాటు గడిపారు. ఉపాధ్యాయులు ఉదయ కిరణ్, నాగభూషణంల క్లాస్ ప్రజెంటేషన్‌ను అభినందించారు. పిల్లలను విషయ సామర్థ్యాన్ని ప్రశ్నించి తెలుసుకొని పిల్లలతో బోర్డుమీద రాయడం, చదవడం చేయించారు. నోటుబుక్స్ చెక్ చేసి సంతృప్తి వ్యక్తం చేస్తూ పిల్లలకు చాక్లెట్స్ పంపిణీ చేశారు. తదనంతరం డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీ, కిచెన్ షెడ్, టాయిలెట్స్ ఇతర సౌకర్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సౌకర్యాలన్నీ ముందే పాఠశాలలో ఉన్నాయని మనఊరు-మనబడిలో భాగంగా డ్యూయల్ డెస్క్ బెంచ్ లు అందించారు అని హెచ్‌ఎం తిరుమల తెలిపారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-చెన్నారావుపేట

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆదేశాలమేరకు తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోనిరూ.6.50 కోట్లతో చెన్నారావుపేట నుండి ఉప్పరపల్లి గ్రామం వరకు నూతనంగా నిర్మించిన బీటీ, సీసీ రోడ్ల పనులకు, మండల కేంద్రంలో రూ.1.50 కోట్లతో నూతనం గా నిర్మించనున్న అంతర్గత సీసీరోడ్ల పనులను సర్పంచ్ కుండే మల్లయ్య, జెడ్పీటీసీ పత్తినాయక్, వైసీపీ కంది కష్ఠారెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.రఫీ, మాజీ జెడ్పీటీసీ రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి తిరుపతి, మాజీ ఎంపీపీ జక్కా అశోక్‌లతో కలిసి హెల్త్ సబ్‌సెంటర్‌ను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఐకెపి భవనంలో అధ్యక్షురాలు కడుదూరి హైమా అధ్యక్షతన, ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జెడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్దిస్వప్నలు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు ముధసాని సత్యనారాయణ రెడ్డి, మురారి రవి, ఎంపీటీసీ విజేందర్ రెడ్డి, మహేందర్, సొసైటీ డైరెక్టర్లు, వార్డ్ మెంబర్లు, ఆశ వర్కర్లు, విఏఓ లు, సీసీలు కట్టయ్య, మహేందర్, వెంకన్నలు పాల్గొన్నారు.

సోషలిజానికి శాస్త్రీయ రూపం ఇచ్చిన మేధావి కారల్‌మార్క్స్



నవతెలంగాణ-హనుమకొండ

మొట్టమొదటిసారిగా సోషలిజానికి ఒక శాస్త్రీయ రూపం ఇచ్చిన మేధావి కారల్ మార్క్స్ అని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. మంగళవారం 31 వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్‌లోని ఎంఆర్ భవన్‌లో మార్క్స్ 140వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ పెట్టుబడిదారి విధానసంస్థానంలో సోషలిజం రావడం అనివార్యం అని చెప్పిన మహామేధావి కారల్ కార్క్స్ అన్నారు. పెట్టుబడిదారీ విధానంలో ఆవిర్భవించిన కార్మికవర్గం పెట్టుబడిదారీ విధానాన్ని అంతమొందించి, సోషలిజాన్ని సాధిస్తుందని స్పష్టంచేసిన దార్శనికుడు అన్నారు. మార్క్సిజాన్ని ఆయుధంగా చేసుకొని అనేకదేశాల్లో కార్మికవర్గం అంతం చేసిందని, సోషలిస్ట్ విప్లవాలు సాధించిందని తెలిపారు. గత శతాబ్దం చివరలో సోషలిజానికి తగిలిన ఎదురుదెబ్బ లతో మార్క్సిజం పని అయిపోయిందని, కొరగనిదని పెట్టుబడిదారులు ప్రచారం అందుకుందని కానీ 2008లో అమెరికాలో ప్రారంభమై, ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక సంక్షోభం పరిస్థితిని మార్చేసిందని ఆయన అన్నారు. మర్క్స్ తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురుకున్నారని, ఆయనకు జెన్నీ, ఎంగిల్స్‌ఎనలేని సహకారం అందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం సౌత్ మండల కమిటీ సభ్యులు ఆలకుంట్ల యాకయ్య, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వలు, పార్టీ సభ్యులు మాచర్ల సతీష్ , కోలిపాక సాంబయ్య, గురువారెడ్డి, శ్రావణ్ కుమార్ ,రోజా, కోటేశ్వరి ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనులను వేగవంతం చేయాలి




నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మన ఊరు-మనబడి పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. పెద్దపూర్, ఆత్మకూర్, అక్కంపేట గ్రామాల్లో జరుగుతున్న పనులను జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మంగళవారం పరిశీలించారు. ఈ పనులను వెంటనే పూర్తిచేయాలని కాంట్రాక్టు ఏజెన్సీలను కోరారు. చేస్తున్న పనులకు వెంటనే బిల్లులు మంజూరు కావడానికి ఎంబీ రికార్డ్ చేయాలని పిఆర్ ఏ.ఈ ని ఫోన్లో ఆదేశించారు.పనులు నాణ్యతతో జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ కోరారు. గూడెప్పాడ్‌లోని కంటి వెలుగు శిబిరంను కూడా ఆమె సందర్శించారు.

అనంతరం పెద్దపూర్,గూడెప్పాడ్ నర్సరీలను సందర్శించి పచ్చదనంతో ఎక్కువ మొక్కలు పెంచాలని సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్ రెడ్డి, ఎపిఓ రాజిరెడ్డి, కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షులు మేడ యాదగిరి, రవికుమార్, క్రాంతి,సంపూర్ణ పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని హన్మకొండ డిఎంహెచ్‌ఓ సాంబశివరావు తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిఎంహెచ్‌ఓ సాంబశివరావు ఆత్మకూర్ పిహెచ్‌సి కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య పరీక్షలకు వచ్చిన మహిళలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆత్మకూర్ పిహెచ్ సి లో పరీక్ష సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా 8 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.మొదటి 45 మంది మహిళలు ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారని మండల వైద్యాధికారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్వో యాకోబ్‌పాషా, కంటి వెలుగు పిఓ రవీందర్ రెడ్డి, అశోక్‌రెడ్డి, మండల వైద్యాధికారి స్పందన, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో ఆయన మంగళవారం సంక్షేమ పథకాల చెక్కులు అందజేశారు పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందనే విషయం గ్రహించాలన్నారు 19 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 19లక్షల 2200 రూపాయ లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 13 మంది లబ్ధిదారులకు రూ.4,38,500ల చెక్కులుఅందజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కొత్తపల్లికి చెందిన లక్కిరెడ్డి లింగారెడ్డి కుటుంబసభ్యులకు రూ.2లక్షలు చెక్కును అందజేశారు. అనంతరం కొత్తకొండ దేవస్థాన చైర్మన్ కుమారస్వామి తండ్రి మాడిశెట్టి కిష్టయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పీటీసీ వంగ రవి సర్పంచ్‌లల ఫోరం అధ్యక్షులు గూడెల్లి రాజిరెడ్డి ఎంపీటీసీల ఫోరంఅధ్యక్షులు మండల సురేందర్ అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి పై డీపీఓ ఆగ్రహం



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని బోటిమీద తండా గ్రామ పంచాయతీని జిల్లాపంచాయతీ అధికారి కటకం కల్పన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన పల్లె ప్రగతి పనులలో పురోగతిలేదని, కార్యాలయ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు రికార్డులు పూర్తిస్థాయి లో అప్డేట్ చేసి ఉండాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం బుధరావుపేటను సందర్శించి మనఊరు-మనబడి కా ర్యక్రమంలో పాఠశాలలో నిర్మిస్తున్న ప్రహరీ గోడకు అడ్డుగా ఉన్న డబ్బా దుకాణాలు తొలగించాలని గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాఠశాలను పరిశీలించి, వెంటనే తగు చర్యలు తీసుకొని డబ్బాలు తొలగించి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా చేయాలని పంచాయతీ కార్యదర్శి దోమల రజితని ఆదేశించారు. డిపిఓ వెంట ఎంపీవో పసరగొండ రవి, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ తదితరులు ఉన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన వైద్య అధికారుల బృందం



నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా సేవలు అందించిన ప్రావీణ్య వరంగల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య అధికారి కాజీపేట వెంకటరమణ ఆధ్వర్యంలో వైద్యాధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంటి వెలుగు కార్యక్రమం ఫీడ్‌బ్యాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అదనపు పౌర సంబంధాల అధికారి, బి.ప్రేమలతకు కంటి అద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు లోకల్ బాడీ అశ్విని తానాజి వాకడే , రెవెన్యూ శ్రీవాత్సవ, డాక్టర్ గోపాలరావు, అప్తమాలిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్, డిపిఓ అర్చన, సిబ్బంది పాల్గొన్నారు.

మార్చి 17న జన చైతన్యయాత్ర



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేటీకరణ విధానాలను నిరసిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించడానికి సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రను వరంగల్‌లోని ఆజాంజాహి మిల్లు గ్రౌండ్‌లో ఈనెల 17న సిపిఐ (ఎం) కేంద్ర ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభించనున్నారు. జనచైతన్యయాత్రతో కేంద్రంలోని బీజేపీ మతోన్మాద, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, సమైక్య స్ఫూర్తికి, మతసామరస్యానికి తూట్లు పొడవడం, సామాజిక న్యాయానికి తిలోదకాలివ్వడం వంటి వాటిని ఎండగట్టనున్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామిలను ప్రధాని మోదీ విస్మరించడం, సాక్షాత్తు పార్లమెంటులోనే కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో లేదని ప్రకటించడమే కాకుండా, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం నేటికీ ఏర్పాటు చేయకపోవడం, స్థానికంగా వున్న నివేశనస్థలాలు తదితర సమస్యలను ఈ యాత్రలో ప్రస్తావించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి తదితరులు పాల్గొననున్నారు. బహిరంగసభలో సీతారాం ఏచూరి ప్రసంగించిన అనంతరం జన చైతన్యయాత్రను ప్రారంభిస్తారు. ఇక్కడి నుండి యాత్ర మహబూబా బాద్ జిల్లాకు బయలుదేరుతుంది. ఈయాత్రలో భాగంగా కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలతో కార్పొరేట్ కంపెనీలకు ప్రజాధనాన్ని ఎలా దోచిపెడుతున్నారో తేటతెల్లం చేయనున్నారు.

2014లో రూ.419 ధర వున్న గ్యాస్‌ధర నేడు రూ.1,150లకు పెరగడమే కాకుండా ధరల పెరుగుదలకు గల కారణాలను ప్రజలకు తెలియచేసి బిజెపి ప్రభుత్వ దుశ్చర్యలను వివరించనున్నారు. ప్రపంచ మానవాభివృద్ధి ఆకలి సూచికలో మనదేశం స్థానం 141కి దిగజారడాన్ని ప్రజలకు వివరించి చైతన్య పరచనున్నారు. మతోన్మాద విధానాలతో ఒకే భాష, హిందీ, సంస్కృతాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడం, విద్యలో జ్యోతిష్యాన్ని ప్రవేశపెట్టడం, ఒకే మతమంటూ హిందూయేతర మతాలపై దాడులు చేయడం వంటిచర్యలను ప్రజల్లో ఎండగట్టనున్నారు. మత సామరస్యానికి తూట్లు పొడుస్తున్న ఘటనలను ప్రజల దృష్టికి తేనున్నారు. ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగిస్తున్నారు. సోషల్ మీడియాలో తమ భావాలను షేర్ చేసుకుంటున్న వారిపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం వంటి అంశాలను ప్రస్తావించనున్నారు.

బీజేపీ మతోన్మాదంపై సంకులసమరం

సీపీఎం నేత సీతారాం ఏచూరి రాక

కాజీపేట రైల్వేస్టేషన్ నుండి బైక్‌ర్యాలీ

హన్మకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ఈనెల 17న ఉదయం 8.30 గంటలకు బైక్ ర్యాలీని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభిస్తారు. ఈ బైక్ ర్యాలీ హన్మకొండలోని 'కుడా' గ్రౌండ్‌కు చేరుకున్నాక, ఉదయం 9.00 గంటలకు బహిరంగసభ జరుగుతుంది. ఈ సభకు సిపిఐ (ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి అధ్యక్షత వహిస్తారు. ఈ సభలో తమ్మినేని వీరభద్రంతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మీ తదితరులు పాల్గొంటారు. బహిరంగసభ ముగిసిన అనంతరం బైక్‌ర్యాలీతో సిపిఐ (ఎం) నాయకత్వం వరంగల్ ఆజాంజాహి మిల్లు గ్రౌండ్‌కు చేరుకొని అక్కడ జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. బహిరంగసభ ముగిశాఖ ఈ యాత్ర మహబూబాబాద్ జిల్లాకువెళ్తుంది. హన్మకొండ, వరంగల్, మహ బూబాబాద్, ములుగు, భూపాలపల్లి, భద్రాది కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి,రంగారెడ్డి జిల్లాల గుండా ముందుకుసాగి ఈనెల 29న హైద్రాబాద్‌లో ముగియనుంది. ఈ యాత్రకు సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు నాయకత్వం వహించనున్నారు. యాత్రలో కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, చెరుపల్లి సీతారాములు పాల్గొంటారు.

బహిరంగసభను విజయవంతం చేయాలి : బొట్ల చక్రపాణి

హన్మకొండ 'కుడా' గ్రౌండ్‌లో ఈనెల 17న ఉదయం 9.00 గంటలకు నిర్వ హించనున్న బహిరంగసభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి కోరారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, లౌకిక వాదులు, మేధావులు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





ఇంటి స్థలాలకు పట్టాలు అందజేత



నవతెలంగాణ -మహాముత్తారం

ప్రభుత్వ స్థలంలో గతంలో ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారికి 58, 59 సర్క్యులర్‌లో భాగంగా పట్టాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనమేరకు దరఖాస్తులు చేసుకున్న వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే రమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, జెడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిలు మంగళవారం పట్టాలు అందించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మహాముత్తారం మండలం యామన్‌పల్లికి చెందిన గోగికర్ రాజయ్య, అంకరి శ్రీనివాస్, బోర్లగూడెం గ్రామానికి చెందిన లక్ష్మిలకు పట్టాలను అందించారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి. కోమాల. చంద్రమౌళి. సారంగపాణి. రాచకొండ భాస్కర్.పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి
- జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి
- జెడ్పి చైర్ పర్సన్ శ్రీ హర్షిణీ
- గరం గరంగా జెడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భూపాలపల్లి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశానికి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహరిని అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అదనపు కలెక్టర్ దివాకరాలతో కలిసి సమీక్ష నిర్వహించారు. మొత్తం 11 ఎజెండా అంశాలపై చర్చ కొనసాగగా సంబంధిత అధికారులు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అనంతరం విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న జాయింట్ కలెక్టర్ స్వర్ణలతను బదిలీ చేయాలంటూ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పౌరసరఫరాల శాఖ లో జరిగిన ఈ సంఘటనను పూర్తిస్థాయిలో విచారణ జరిపించి కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ సభ్యులకు తెలిపారు. సివిల్ సప్లై లో జరుగుతున్న అవినీతిపై వారం రోజుల్లో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు.

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా సంభందిత ప్రభుత్వ అధికారులు సభ్యులు చొరవవ చూపాలని ఆదేశించారు నేషనల్ హైవే మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా అధికారులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. విధుల నిర్వహణలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దాంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు ఉంటాయని అన్నారు. నేషనల్ హైవే,పంచాయతీరాజ్ శాఖ లలో జరుగుతున్న అభివృద్ధి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

అనంతరం జడ్పీ చైర్ పర్సన్ శ్రీహరిని మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సభ్యులు పార్టీలకు అతీతంగా సభలో ఒకరినొకరు గౌరవించుకొని ప్రజా సమస్యలను లేవనెత్తు తు సమస్యల పరిష్కారానికి మార్గం చూసుకోవాలని అన్నారు.

జెడ్పి సమావేశంలో తీర్మానాలు :

ఈ సమావేశంలో పౌర సరఫరా శాఖలో జరుగుతున్న అవినీతిపై స్పందిస్తూ వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సభలో జడ్పిటిసి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.అదే విధంగా భూపాలపల్లి జిల్లా ఏర్పాటు అయిన నేపథ్యంలో జిల్లా లోని పంచాయతీ రాజ్, భూమి రిజిస్ట్రేషన్ కార్యలయాలను ములుగు నుంచి వేరుచేసి భూపాలపల్లి జిల్లాకు ప్రత్యేకంగా కేటాయించాలని సభలో తీర్మానం చేసి పంపించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ దివాకర్ , సీఈఓ రఘువరన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, అన్ని మండలాల ఎంపీపీలు రెడ్డి మల్లారెడ్డి, మలహర్రావు, రాణి బాయ్ పంతకాని మ్మయ్య ,జడ్పీటీసీలు జోరుక సదయ్య, పులి తిరుపతిరెడ్డి ,సాయిని విజయ ముత్యం, లింగమల్ల శారద, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు
- జన చైతన్య యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-భూపాలపల్లి

బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జన చైతన్య యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఈ నెల 17వ తేదీ నుండి 29వ తేదీ వరకు దేశంలో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యాత్రను జయప్రదం చేయాలని కోరారు. దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశం లో ఉన్న అన్ని వర్గాల ప్రజల పై దాడి కొనసాగిస్తుందని మండిపడ్డారు. దేశం లో ఎన్నికల ముందు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని జీరో అకౌంట్స్ తీసుకొమ్మని చెప్పి ఇప్పటి వరకు అకౌంట్లో ఒక్క రూపాయి కూడా ఇవ్వక పోగ నోట్లు రద్దు చేసి 500 మంది కి పై పేదల ప్రజల ప్రాణాలను తీసుకుందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వ సంస్థలు అమ్ముకుంటూ పోతు నిత్య అవసరాల ధరలను మాత్రం రోజు రోజు పెంచుకుంటూ పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన బిజెపి ప్రభుత్వం ఇప్పటికీ ఒక్క ఉద్యగం ఇవ్వక పోగ కరోనా కాలం లో అనేక మంది కుటుంబాల రోడ్డు మీద పడ్డా వారిని ఒక్క కుటుంబాన్ని ఆదుకున్న పాపాన పోలేదన్నారు. ఈ నేపథ్యంలోని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజానీకాన చైతన్యవంతం చేయడం కోసం అనేక నిరసన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రంలోని ఈనెల 17వ తేదీన వరంగల్ జిల్లా కేంద్రంగా జనచైతన్య యాత్రను ప్రారంభించడం జరుగుతోంది ఈ జన చేతన యాత్ర 18వ తేదీన ఉదయం 10 గంటలకు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకుంటుందన్నారు. హనుమాన్ సెంటర్ నుండి డిగ్రీ కళాశాల వెనుక ఉన్నా మార్కెట్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి అనంతరం డిగ్రీ కళాశాల వెనుక అంగడి బజార్లో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలలనున్న ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంపేటి రాజయ్య, చెన్నూరి రమేష్, దామెర కిరన్, జిల్లా కమిటీ సభ్యులు పసుల వినయ్, శ్రీకాంత్, సకినాల మల్లన్న, శ్రావణ్ కుమార్, లక్ష్మణ్ ,మహేందర్ పున్నమి చారి ,నరేష్ ,రవికుమార్ లక్ష్మక్క రఘుపాలు, క్రాంతి ,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సమావేశాలపై చిన్న చూపు..

- ముందు వెలవెల.... తర్వాత కళకళ...
- సమయపాలన పాటించని ప్రజాప్రతినిధులు
- 12:30 కు ప్రారంభంమైన సమావేశం
- అధికార సభ్యుల చర్చలతో ముగిసిన వైనం..

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజాప్రతినిధులు, అధికారులతో ఒకప్పుడు మినీ అసెంబ్లీని తలపించేలా సాగాల్సిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాలు వెలవెలబోతున్నాయి. కొత్తగా ఏర్పడిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పాలకులు అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. అధికార పార్టీ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అడపాదడపా హాజరువుతున్నా ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు సైతం సమావేశానికి హాజరు కాలేదు. దీని వల్ల ప్రజా సమస్యలపై మాట్లాడేవారు కరువయ్యారు. సభ్యులు లేవనెత్తిన సమస్యకు పరిష్కారమే దొరకడం లేదు. కేవలం అధికార పార్టీ బీఆర్ఎస్ సభ్యుల చర్చలతోనే ముగిస్తున్నారు. దీని వల్ల ప్రజల సమస్యలు పరిష్కరించకుండాపోతున్నాయి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న సర్వసభ్య సాధారణ సమావేశాలకు ఒక్కోసారి అధికారులు హాజరు కాకపోగా మరోసారి ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో ఇక్కడి సమస్యలు అక్కడే మిగిలిపోతున్నాయి.ప్రతి మూడు నెలలకోసారి సర్వసభ్య సమావేశాలు, స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈనెల 3న జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌజ్ లో జరిగిన సమావేశంలో కేవలం ఐదు శాఖల ఎజెండాపై సమీక్ష జరిపి సమావేశాన్ని అర్థాంతరంగా ముగించిన విషయం తెలిసిందే ఇదే సమావేశాన్ని తిరిగి 14వ తేదీకి వాయిదా వేయడంతో తిరిగి మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.



ముందు వెలవెల.... తర్వాత కళకళ

11 రోజుల తర్వాత పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశం ఉదయం 10:30 ప్రారంభం కావలసి ఉండగా 12:30 దాటిన తర్వాత ప్రారంభమైంది ముందుగా జడ్పీ సీఈవో రఘువరన్ సభ వేదికపై హాజరుకాగా ఎంపీపీలు పంతగాని సమ్మయ్య, రాణి బాయి, యార మల్లారెడ్డి, మందల లావణ్య లతోపాటు జిల్లా అధికారులు హాజరయ్యారు. ఇదే సమయంలో మహ ముత్తారం జెడ్పిటిసి లింగమల్ల శారద హాజరయ్యారు. మిగతా జడ్పిటిసి సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశం జరుగుతుందా లేదా అని చర్చ కొనసాగింది.

12:30 దాటిన తర్వాత జడ్పీ చైర్పర్సన్ శ్రీహర్షిని సభా వేదిక పైకి రాగా ఐదు నిమిషాల తేడాతో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తో పాటు అధికార పార్టీ జెడ్పిటిసి సభ్యులు జోరుక సదయ్య పులి తిరుపతిరెడ్డి, సాయిని విజయ,లు హాజరయ్యారు. ఐదు నిమిషాల తేడాతో జిల్లా కలెక్టర్ బవేష్ మిశ్రా హాజరు కాగ

మరో ఐదు నిమిషాల వ్యవధిలో జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర లు హాజరు కావడంతో సభ నిండుకుండల కనబడింది.. మొదట వెలవెలబోయిన సమావేశం అధికారులు ప్రజాప్రతినిధుల హాజరు కావడంతో సమావేశ ప్రాంగణమంతా కలకలలాడింది..

సమావేశ నిర్వహణలో జడ్పీ చైర్పర్సన్ నిర్లక్ష్యం...

పంతకాని సమ్మయ్య, ఎంపీపీ కాటారం



జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహణలో జెడ్పి చైర్ పర్సన్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది. ప్రతి మూడు నెలలకు నిర్వహించాల్సిన సమావేశం నీరుగారిపోతుంది. ప్రజా సమస్యలు సంక్షేమ కార్యకలాపాలపై జిల్లా అధికార యంత్రాంగంతో నివేదికలు తెప్పించి ప్రజాప్రతినిధుల సమక్షంలో చర్చించాల్సిన సమావేశాలు తోతూ మంత్రంగా జరుగుతున్నాయి. ఉదయం 10:30 కు ప్రారంభం కావాల్సిన సమావేశాలు 12 :30 దాటి ప్రారంభం కావడంతో కేవలం రెండు, మూడు శాఖల సమీక్ష కావడంతో సమావేశం అర్థాంతరంగా రద్దు చేయడం జరుగుతుంది. జడ్పీ చైర్ పర్సన్ జిల్లా కేంద్రంలో స్థానికంగా ఉండకపోవడం ఒక కారణమైతే ప్రోటోకాల్ వివాదం ఆధిపత్య పోరుతో సమావేశాలు సక్రమంగా జరగడం లేదు.

విధులపై నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలేవి

లింగమల్ల శారద, జడ్పిటిసి మహముత్తారం ...



జిల్లా ఏర్పడిన నాటినుండి నేటి వరకు విధులపై నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలే తీసుకోవడం లేదు. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదు. జిల్లా అన్ని శాఖల అధికారులపై పట్టు లేకపోవడంతో అధికారులు సైతం పూర్తిస్థాయి నివేదికలు ఇవ్వకుండా అరకోర సమాచారంతో సభలకు వస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి జిల్లా అభివృద్ధికి పాటుపడాలి..

రోడ్డు నిర్మాణంలో నాణ్యత తాకట్టు.?

- రూ.లక్షల ప్రజా దనం..
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు.

రోడ్డు నిర్మాణంలో గుత్తేదారు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా నిర్మాణ పనులు చేపట్టడంతో రూ లక్షల ప్రజా సోమ్ము దుర్వినియోగమైన పరిస్థితి మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో చోటు చేసుకుంది. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణ సౌకర్యాలు కల్పించాలనే నేపథ్యంలో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యార్థం కోసం మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలోని ప్రకృతి వనం నుంచి తాడిచర్ల ఎర్రగుంట వరకు పంట పొలాల మీదుగా సుమారు రెండు కిలోమీటర్ల మేర (ఈజీఎస్)జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 50 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కాంట్రాక్టు పనులు చేపట్టిన గుత్తేదారు నిబంధనలు పాటించకుండా పైన పటారం లోన లొటారం అన్నట్లుగా పనులు చేసి గుత్తేదారు చేతులు దులుపుకున్నాడు. కాగా అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేయాల్సిన సంభందిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతు ఇటువైపు కన్నెత్తి చూడక పోవడంతో గుత్తేదారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా తయారైంది. నిర్మాణంలో భాగంగా 40ఎంఎం కంకర కు అడుగు భాగంలో నామ మాత్రమైన మట్టి వేయడం భాగంలో ఎర్ర మట్టి పై పై పూతలాగా పోయడంతో కంకర కూడా మునగక పోవడమే నిదర్శనం. రోడ్డు నిర్మాణం చేస్తున్న క్రమంలో రోలర్ తోక్కిస్తు వాటర్ తో క్యూరింగ్ చేయక పోవడం వల్ల పది కాలాలు ఆగల్సిన రోడ్డు ఆదిలోనే హంస పాదు లా తయరయినట్లుగా స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పనులపై పర్యవేక్షణ చేసి నాణ్యత లోపంగా పనులు చేసిన గుత్తేదారు పై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ బెగుళూర్ గ్రామ కమిటీ ఎన్నిక..

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని బెగుళూర్ లో మంగళవారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ మాదిగ, ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గా కొరల్లా ప్రతాప్, ఉపాధ్యక్షుడు కొయ్యల అశోక్, కార్యదర్శిగా కొయ్యల సదానందం. ప్రధాన కార్యదర్శిగా కొయ్యల రాము, గ్రామ కోశాధికారిగా చెన్నూరి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ సురేష్ మాదిగ మాట్లాడుతూ ఏప్రిల్ 4 న తెలుగు రాష్ట్రాలలో జాతీయ రహదారుల దిగ్బంధం చేయడానికి సన్నద్ధం కావాలని కోరారు.జరుగబోయేపార్లమెంట్ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంథన రవితేజ, కొలుగూరి శ్రీకాంత్, తదితరులు పాల్గోన్నారు.



మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిసిన అట్టెం రమేష్

నవతెలంగాణ -మహాముత్తారం

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్‌తో బీఆర్ఎస్ నాయకులు అట్టెం రమేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. తెలంగాణ ఉద్యమం లో మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం తరుపున అట్టెం రమేష్ పోరాడిన విషయాన్ని మంత్రి బండ ప్రకాష్ వివరించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడితే పార్టీ అండగా ఉంటుందని మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ నాయకులు రాజ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు సతీష్ పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు.

దక్షిణ కాశీగా పిలువబడే కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కమిటీలో మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల అధికారప్రతినిది బండి రాజయ్య కు డైరెక్టర్ గా అవకాశం కల్పించారు.ఈ ప్రమాణ శ్వీకారోత్సవానికి తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు,ఎంపిటిసి సభ్యురాలు రావుల కల్పన మొగిలి,సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వర్ రావు తోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.

కళాశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

నవతెలంగాణ - కాటారం

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో 2021-22 బ్యాచ్ విద్యార్థులు కళాశాలకు అంబేద్కర్ చిత్రపటాలను అందజేశారు. కళాశాలకు విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటాలను వితరణ చేయడం పట్ల ఉపాధ్యాయులు వారి ఆదర్శగుణాన్ని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, జె శ్రీలత, జి.రాకేష్, కె.సంధ్యారాణి, కె.రాజయ్య, పి. కష్ణమాచారి, పి.డి. మంతెన శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు.

నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళలు అని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి8 తారీకు నుండి 14 వ తారీకు వరకు జరిగిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడలు, మెహందీ చిరుదాన్యాలపై వంటల పోటీలు, రంగోలి, డిబేట్ తదితర అంశాల్లో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులకు ప్రథమ ,ద్వితీయ తతీయ బహుమతితో పాటు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకట రాణి సిద్దు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మేకల రజిత, పానుగంటి హారిక, ఎడ్ల మౌనిక, చల్లా రేణుక, రజిత , కో ఆప్షన్ నెంబర్ కమల, మున్సిపల్ కమిషనర్ అవినాష్ ,మున్సిపల్ ఇంజనీర్ రోజా, మెప్మా డీఎంసీ రాజేశ్వరి, సి ఓ నిర్మల ఆర్పీలు ఎస్ హెచ్ జి సభ్యులు టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు స్వప్న మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మహిళలు రాజకీయంగా,ఆర్థికంగా, పురుషులతోపాటు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో ఇటీవల నాబార్డు సౌజన్యంతో స్వశక్తి మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మహిళలు నెలరోజులపాటు శిక్షణ పొందారు. మంగళవారం శిక్షణ పూర్తియిన మహిళలకు సర్టిఫికెట్, సైపండ్ పత్రాలను స్థానిక సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, ఎంపిపి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం రవి చైతన్య, వెలుగు రేఖా గ్రామీణ అభివద్ధి సంస్థ సిఈఓ రజిత, ఉప సర్పంచ్ బొబ్బిలి సురేష్,పంచాయతీ కార్యదర్శి సమ్మరాజు,వార్డు సభ్యులు, శిక్షణ నిర్వాహకులు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, పండ్ల పంపిణీ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం కేంద్రంలోని జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో జనసేనపార్టీ పదోవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల 10వ తరగతి విద్యార్థు లకు కాటారం మండల నాయకులు జనగాం పవన్ ఆధ్వర్యంలో ఫ్యాట్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా జిల్లా సనత్ కుమార్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో జనసేనను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామనానరు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రమేష్, బండం ప్రణయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ -మహాముత్తారం

అరకొర జీతాలతో మా కుటుంబాలు ఎన్నో అవస్థలు పడుతున్నామని మండలంలోని కరోబార్లు ఆరోపించారు. కామారెడ్డి జిల్లాలో గ్రామ పంచాయతీ సిబ్బంది కొంగరి బాబు జీతాలు రాక ఆర్థిక పరిస్థితులకు లోనై గ్రామపంచాయతీలోనే ఆత్మహత్య చేసుకోవడంతో నిరసనగా మంగళవారం మహ ముత్తారం మండల కేంద్రంలో కారోబార్ సిబ్బంది విధులు బహిష్కరించి మండల పరిషత్ కార్యాలయంలో మౌనం పాటిస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం బాధ్యత మృతుడి కుటుంబానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు.

మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

- డీఆర్డీవో పీడీ పురుషోత్తం

నవతెలంగాణ-గణపురం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డిఆర్‌డిఓ పి డి పురుషో త్తం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథ మిక పాఠశాలలో నిర్మించిన మన ఊరు మనబడి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ట ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చారు. ఉపాధి హామీ పనులు గ్రామాల్లో చేపట్టాలన్నారు. వలసలు నివారించేందుకు ఈ పనులు పెట్టామని కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా అధికారులు తగు చర్యలు తీసుకొని కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి. ఇంచార్జ్ ఏపీవో రాజు. పంచాయతి కార్యదర్శి విజేందర్. టి ఏ లు శ్రావణ్. నవ్య. రాజశ్రీ. రామ్ చందర్. మౌనిక. తదితరులు పాల్గొన్నారు.



సోలార్ లైట్స్ పంపిణి చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్


మండలంలోని సూరారం జిల్లా పరిషత్ హై స్కూల్లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్వర్యంలో ఏర్పాటు మంగళవారంచేసిన కార్యక్రమంలో పాల్గొని సోలార్ లైట్స్ పంపిణీ చేసిన మాజి మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు విద్యార్థులతో మాట్లాడుతూ చదువుకుంటేనే సంస్కారం ఉంటది,ఆ సంస్కారపరంగా, మంచి పౌరులుగా ఈ దేశానికి ఎంతో అవసరం అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడాల అరుణ, సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి మడక తిరుమల ప్రతాపరెడ్డి, ఎంపిటిసి ఆకుతోట సుధాకర్ మంచినీళ్ల దుర్గయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను తనిఖీ చేసిన ఏపిడి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలం లోని మేదరమెట్ల, అంకుశాపూర్ గ్రామంలో నర్సరీలను మంగళవారం జిల్లా ఏ.పి.డి మంజులదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు.నర్సరీలో వంద శాతం మొక్కలు బతికి ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో పెట్టిన కొలతల ప్రకారం కనీసం 8 గంటల పని చేస్తే 257 రూపాయల చొప్పున డబ్బులు పడుతాయని గ్రామం అభివది చేయడానికి (గ్రామ పంచాయతీ బిల్డింగ్,సి.సి రోడ్లు)నిధులు ఉంటాయని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ముఖ్యంగా చెరువులో పూడికతీత,ఫారం పాండ్,ఫిష్ పాండ్, పంట కాలువలో పూడికతీత పనులు చేయుటకు అవకాశం ఉందన్నారు. ప్రతి గ్రామంలో 60 మంది కూలీలకు పని కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కష్ణవేణి, ఏ.పి.ఓ కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్స్, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.









వోల్టేజ్ నివారణకు కెపాసిటర్లు : లైన్మెన్ వెంకట నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కట్కూరు, విఎస్ఆర్ గ్రామాలలో శివారులో గలవ్యవసాయ బావులకు సంబంధించిన స్టార్టర్లకు మోటర్లు మంచిగా నడవడానికి కెపాసిటర్లు ఫిక్స్ చేస్తున్నామని లైన్మెన్ వెంకట నరసింహారెడ్డి, జేఎల్ఎం పరుశరాములు, కట్టర్ ఆంజనేయులు బిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటార్లలో లోవోల్టేజ్ ప్రాబ్లం ఉన్నా విద్యుత్ సరఫరా సరిపడే విధంగా కెపాసిటర్లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సత్యనారాయణ, నర్సంహులు, కుమార్, పోచయ్య, కనకయ్య, రవి, నర్సింహ, సతీష్, కరుణకర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల స్టేషనరీ పంపిణీ



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న 150 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ జనగాం సూర్య ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, ఎగ్జామినేషన్ స్టేషనరీ ,పరీక్ష ప్యాడ్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పప్పు వెంకట్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పాఠశాలలో క్రమశిక్షణ, ఏకాగ్రతతో సాధన చేస్తూ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గౌరవాన్ని తెచ్చిపెట్టాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లయన్ మెంబర్స్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూపు రేఖలు మారాయ్

- ఆడబిడ్డల క్షేమమే సర్కారు ధ్యేయం
- దేశంలో ఎక్కడా లేని పథకాలు రాష్ట్రంలోనే అమలవుతున్నాయి
- విద్యా హబ్‌గా మానుకోట జిల్లా - మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలు బాగుంటేనే ఇంటికి ఆరోగ్యమని ఆరోగ్య మహిళా పథకంతో అన్ని వ్యాధులకు పరిష్కారమని పైసా ఖర్చు లేకుండా ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. అనతరం మహిళా ఆరోగ్యం ఇంటి సౌభాగ్యం పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఒకే రోజు 15నార్మల్ డెలివరీలు చేసిన వైద్య బృందాన్ని మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్‌మాట్లాడుతూ ఆడబిడ్డల ఆరోగ్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పథకానికి శ్రీకారం చుట్టిందని మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. ఆరోగ్య మహిళా ద్వారా ఏర్పాటు చేసిన దవాఖానల్లో అటెండర్ నుంచి డాక్టర్ వరకు అందరూ మహిళలే ఉంటారని, నిర్భయంగా వెళ్లితమ ఆరోగ్య సమస్యలు చెప్పుకోవచ్చని సూచించారు. పేషంట్లతో పాటు వారి సహాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఆసుపత్రిలో ప్రత్యేకంగా షెడ్డు ఏర్పాటు చేసి అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. అందుకు మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక చొరవ తీసుకుంటానాని హామీ ఇచ్చారు. అనంతరం రేడియాలజీ హబ్‌ను మంత్రి పరిశీలించారు. ఆసుపత్రిలో పలువురు పేషెంట్లను మంత్రి పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య చికిత్స గురించి వైద్యులను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాతోడ్‌తో పాటు జిల్లా జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, జిల్లా కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, డిఎం అండ్ ఎచ్‌వో హరీష్ రాజ్, సూపరింటెంట్ శ్రీనివాస్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

సీఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్యవతి రాథోడ్‌అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 71 మందికి మంజూరైన 50 లక్షల 50 వేల చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు.ఈసందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమందికి మేలు జరిగిందన్నారు. తెలంగాణ రాకముందు రైతులు సాగునీటి కోసం ఎరువుల కోసం కరెంటు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు జిల్లా జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, కొరివి జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి, బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూలమధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొమ్మినేని రవీందర్, నూకల శ్రీరంగారెడ్డి, బిక్షంరెడ్డి, ఎడ్లశ్రీనివాస్ రెడ్డి, బోడా శ్రీను తదితరులు పాల్గొన్న

విద్యా హబ్‌గా మానుకోట జిల్లా...

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణంతో పాటు ఇప్పటికే అందుబాటులో ఉన్న మెడికల్ కళాశాల వివిధ విద్య సంస్థల నిర్మాణం వలన మానుకోట జిల్లా కేంద్రం విద్య హబ్‌గా మారబోతుందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ రామచంద్రపురం కాలనీ సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, గిరిజన గురుకుల బాలికల పాఠశాల స్థలాన్ని, ఆర్తి గార్డెన్స్ సమీపంలోని ఇంజనీరింగ్ కాలేజ్ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఈ ప్రాంతం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గిరిజన గురుకుల (బాలికల) పాఠశాలను రామచంద్రపురం కాలనీలో నిర్మాణ పనులు త్వరలో ప్రారంభంకానున్నాయి అన్నారు. రాష్ట్రంలోనే మొదటి రెసిడెన్షియల్ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు ఇచ్చిన సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు జిల్లా జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్ జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు.

పశుమిత్రలకు కనీస వేతనాలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

పశుసంవర్ధక శాఖకు పశుపోషకులకు మధ్య వారధిగా ఉండి పశువులకు వైద్య సేవలు అందిస్తున్న పశుమిత్రలకు కనీస వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆఫీసులో జిల్లా అధ్యక్షురాలు కొత్త రజినీ అధ్యక్షతన జరిగిన పశుమిత్రల జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వేతనం ఇవ్వకుండా పశుమిత్రలతో వెట్టిచాకిరి చేయించడం దారుణమన్నారు. పశువులకు వైద్య సేవలు చేసినందుకు పశుసంవర్ధక శాఖ నుండి డబ్బులు ఇవ్వకుండా రైతుల నుండి డబ్బులు అడుక్కోవాలని చెప్పడం దారుణమన్నారు. పశుమిత్రల శ్రమను గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్లౌజులు, మాస్కులు, మెడికల్ కిట్‌లు ఇవ్వాలని, ఏఐ ట్రైనింగ్ ఇవ్వని వారికి ట్రైనింగ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న డిఆర్ డీఏ ఆఫీస్, 20న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుమిత్రలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్త శారద, నాయకురాళ్ళు ఝాన్సీ, అనూష, రమ, హేమలత, అరుణ, నాగమణి, సీత, స్వరూప, ఉమారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆంగ్లంపై ఓరియంటేషన్ ప్రోగ్రాం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల కర్లపల్లిలో మంగళవారం స్థానిక ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు ఆంగ్లం పై ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆంగ్ల ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి చల్వాయి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో భయపడకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్ దామోదర్ రిటైర్డ్ (టీచర్) మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లు అలవార్చుకోవాలని ఇతరులతో స్నేహ సంబంధాలు అలవార్చుకోవాలని, గురువులను, తల్లీదండ్రులను గౌరవించాలని, సూచించారు. అలాగే చల్వాయి గ్రామానికి చెందిన యోగ గురువు శ్రీపాల్ రెడ్డి విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. దయసాగర్, అశోక్, నర్సయ్య, జగపతి రావు, ఆదినారాయణ,సమ్మయ్య సత్యనారాయణ, మల్లయ్య, రాములు, లక్ష్మయ్య, రమేశ్వరావు, కష్ణమూర్తి, పనికుమార్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ప్రిన్సిపాల్ వెంకటయ్య



నవతెలంగాణ-మంగపేట

బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎక్కటి సరోజిని శేషారెడ్డి, ఎగ్జామ్ ఛీఫ్ సూపరింటెండెంట్ గూళ్ల వెంకటయ్య తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 128, ద్వితీయ సంవత్సరంలో 138 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నందున కళాశాలలో సిట్టింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 8 గంటలకు కళాశాల ఆవరణలో ఉండాలని 9 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతించబడదని తెలిపారు.

జనార్థన్ రెడ్డిని సస్పెండ్ చేసి జైల్లో పెట్టాలి

బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ బొట్ల కార్తీక్



నవతెలంగాణ-ములుగు

టీఎస్ పిఎస్సి చైర్మన్ జనార్దన్ రెడ్డిని సస్పెండ్ చేసి వెంటనే జైల్లో పెట్టాలని బిఎస్పి జిల్లా ఇన్చార్జి బోట్ల కార్తీక్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం బిఎస్పి పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఎస్పి జిల్లా ఇంచార్జ్ బొట్ల కార్తీక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసిస్టెంట్ ఇంజనీరింగ్ పరీక్ష పత్రం లీకేజీకి కారణమైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్ పిఎస్సి) చైర్మన్ జనార్దన్ రెడ్డిని సస్పెండ్ చేసి వెంటనే జైల్లో పెట్టాలని కార్తీక్ డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో గ్రూప్ 1 ఎస్సై, ఇతర పోటీ పరీక్షలపై పూర్తి విచారణ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ పసులాది ముఖేష్, జిల్లా కోశాధికారి మైసురేష్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కోగిల అజయ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో కుక్కలు, కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల బాధను పట్టించుకోవడంలేదని మున్సిపల్ కమిషనర్ రజితపై మంగళవారం జేఏసీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో బతికే పరిస్థితి లేదని బాధ పడుతున్నానని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ కౌన్సిల్ ప్రజల కోసం పని చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో కుక్కలు కోతులతో ప్రజల అవస్థలు పడుతున్నారన్నారు.చిన్నారులకు వృద్ధులకు కుక్కలతో, కోతులతో పెను ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. దయచేసి ఇప్పటికైనా ఎవరికి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తుంగ కౌశిక్, కొండ్ర ప్రవీణ్, వెంపటి అజయ్, శ్రీనివాస్, భింగి నర్సింహులు, నర్సింగ్, అనిల్ చౌహాన్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో



నవతెలంగాణ-గార్ల

రైల్వే మూడో లైన్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని ఆర్డిఓ కొమరయ్య అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన భూ నిర్వసిత రైతుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే మూడో లైన్ ఏర్పాటు లోభూమి కోల్పోయిన రైతులకు తగిన న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.పక్క మండలం డోర్నకల్, గార్ల మండలంలోని బుద్ధారం గ్రామ పంచాయతీలలో రైతుల భూములు సుమారు ఆరు ఎకరాల భూమి అవసరం ఉందని రైల్వే మూడవ లైన్ నిర్మాణ పనులు చేసేందుకు వస్తువులను నిల్వ చేయడానికి రెండు సంవత్సరాలకు లీజుకి ఇవ్వాల్సిందిగా కోరారు. ఒక ఎకరానికి సంవత్సరానికి గానూ 60 వేల రూపాయలు లీజు కింద చెల్లిస్తామని, బావులు, చెట్లు కోల్పోయిన రైతులకు వంద శాతం పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కొంతమంది రైతులు ఎకరం భూమికి లక్ష యాభై వేల రూపాయలు లీజు ఇవ్వాలని కోరడంతో సమావేశం వాయిదా పడిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్వోలు ఈ రాము, స్వాతి బిందు, ఎస్ఆర్ఎల్ఐపి ఈఈ శ్రీనివాసాచారి, డి.వెంకన్న, ఏవో రామారావు, హార్టికల్చర్ హెచ్ ఓ అనిత శ్రీ, ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ వసుంధర, భూ నిర్వసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి గోస పట్టించుకోని అధికారులు

అధికారులను నిలదీసి అడ్డుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్

త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి - సర్పంచ్ కుమ్మిత లతా అంకిరెడ్డి



నవతెలంగాణ-ములుగు

వేసవికాలం ఆరంభంలోనే తాగునీటి ఎద్దడి పెరిగి గ్రామ ప్రజలకు త్రాగునీరు దొరుకాక గ్రామప్రజలు విలవిలాడుతున్న సంఘటన పోట్లాపూర్ గ్రామంలో నెలకొంది. ములుగు మండల కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉండి నల్లబెల్లి మండలంకు సరిహద్దు గ్రామంగా ఉన్న పొట్లాపూర్ గ్రామం ఏర్పడిన నాటి నుండి తాగునీటి సమస్యతో సతమత అవుతుంది. తెలంగాణ ప్రభు త్వం మాత్రం మారుమూల గ్రామానికి సైతం త్రాగు నీటి సమస్య లేకుండా తీరుస్తామని గొప్పలు చెప్పి మిషన్ భగీరథ పథకాన్ని ఆవిష్కరించి మూడేళ్ల పూర్తిగా వస్తున్న పొట్లాపూర్ గ్రామానికి మాత్రం ఎప్పుటి చిప్ప ఏనుగులో అన్న చందంగా మారింది. మండలంలో చివరి గ్రామంగా ఉన్న పొట్లాపూర్‌లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో 2022లో జిల్లా కలెక్టర్ తాగునీటి సమస్య తీర్చేందుకు తాత్కాలికంగా బావి త్రవించి తాత్కాలికంగా తాగునిటి సమస్య పరిష్కరించాలని నిధులు మంజూరు చేశారు. కానీ మిషన్ భగీరథ అధికారులు మిషన్ భగీరథ పథకం కిందనే రెండు ట్యాంకులు మంజూరు చేసి సరిపడా త్రాగునీటినీ అందించి సమస్యలు తీరుస్తామని చెప్పి మంజూరైన బావిని రద్దు చేయించారు. కానీ గ్రామానికి ఒకటే ట్యాంక్ మంజూరు చేసి దానికి ఎప్పుడు కూడా పూర్తిగా ట్యాంక్ నింపలేదని, అప్పటినుండి ఇప్పటివరకు త్రాగునీటి సమస్య మాత్రం పరిష్కారం కాలేదనీ,సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని గుగోలుపెట్టిన పట్టిన అధికారులు మాత్రం పట్టినట్లు వివరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపించారు. ప్రతి రోజు మిషన్ భగీరథ వాటర్ సగం ట్యాంక్ కూడా నిండకపోవడంతో ఆ నీరు గ్రామంలోని ఒక వాడవు కూడా సరిపోవడంలేదని, దీంతో గ్రామ ప్రజలందరికీ త్రాగు నీరు దోరుకాక అల్లాడుతూ వ్యవసాయ బోర్ల వద్ద త్రాగునీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. గ్రామ ప్రజలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా మంగళవారం గ్రామంలోని త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు మిషన్ భగీరథ డిఈ సంధ్యారాణి, ఏఈ నర్సయ్య లు గ్రామాన్ని సందర్శించి వెళుతున్న సందర్భంగా సర్పంచ్ కుమ్మితా లతా అంకిరెడ్డి, ఉప సర్పంచ్ ఈసం పాపయ్య, వార్డు సభ్యులు అధికారుల వాహనాలను అడ్డుకొని త్రాగునీటి సమస్య పరిష్కరించిన తర్వాతే ఇక్కడి నుంచి వెళ్లాలని ధర్నాకు దిగారు. త్వరలోనే మీ గ్రామ నీటి సమస్య పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చి అక్కడి నుంచి బయటపడ్డారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షం లో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని ఆమె హెచ్చరించారు.

సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ పిలుపు



నవతెలంగాణ-గార్ల

ఈ నెల 17న మాను కోట జిల్లా కేంద్రంలో జరిగే సీపీఎం అధ్వర్యంలో జరిగే జన చైతన్య యాత్ర సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్వర్యంలో సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన దాదాపు దశాబ్దపు కాలంలో కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. ప్రధాని మోడి హయాంలో రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ హింసాత్మక చర్యలకు అజ్యం పోస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సియం కేసీఆర్ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేయాలని దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులైన దరఖాస్తులు చేసుకున్న వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి, రాష్ట్రంలో మతోన్మాద బిజెపి పార్టీ ఎత్తుగడలను చిత్తు చేయడానికి ప్రజలను చైతన్యవంతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా మూడు బృందాల ద్వారా చైతన్య యాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ జన చైతన్య యాత్రలో ప్రజలు పార్టీలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈప్రచారంలో జిల్లా, మండల నాయకులు భూక్య హరి, వి.వెంకటేశ్వర్లు, సిహెచ్. ఎల్లయ్య, యం.నాగమణి, ఆర్.శ్రీను, బి.నరేష్ తదితరులు ఉన్నారు.

కమ్యూనిజమే మానవాళిని కాపాడుతుంది







నవతెలంగాణ-తొర్రూరు

ప్రపంచ దేశాలలో దోపిడీకి, పీడనకు, అణిచివేతకు గురవుతున్న కోటానుకోట్ల మంది ప్రజలను కాపాడేది కమ్యూనిజమేనని సిపిఐ (ఎంఎల్) ప్రజాప్రంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతకర్త,మార్క్స్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ కారల్ మార్క్స్ 140 వర్ధంతి సందర్భంగా మంగళవారం తొర్రూర్ పార్టీ కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 76 సంవత్సరాలు మాత్రమే బ్రతికిన కారల్ మార్క్స్ ప్రపంచ దేశాలలో శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గానికి వర్గ పోరాట సిద్ధాంతాన్ని అందించాడని అన్నారు. అప్పటివరకు వచ్చిన సిద్ధాంతాలన్నీ నాటి పరిస్థితులను వివరిస్తే మార్క్స్ మాత్రం కమ్యూనిస్టు ప్రణాళికతో ప్రపంచాన్ని పెను మార్పులకులోను చేశాడని కొనియాడారు. భారత దేశంలో పెట్టుబడిదారి భహుళజాతి కంపెనీల లాభాల కోసం నరహంతక హిట్లర్ వారసులుగా ఆర్ఎస్ఎస్ బిజెపి పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు.భారత రాజ్యాంగం అది ఇచ్చిన అనేక హక్కులను అన్ని మతాల వారు అనుభవించకుండా కుట్రలు చేస్తున్న బిజెపి హిందుత్వ వాదాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మేకపో తూ గంభీర్యాన్ని ప్రదర్శిస్తుందని, బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కీలక చట్టాలన్నింటిని ఈ రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు మంజంపల్లి వీరన్న మాట్లాడుతూ అష్ట దరిద్రంలో జీవిస్తూ కుటుంబ సభ్యులను కోల్పోయినా దఢదీక్షతో కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని తయారుచేసి ప్రపంచానికి అందించిన ఈ మానవ జాతిలో అత్యున్నత మహా మేధావి మార్క్స్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు బంగారు శ్రీనివాస్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్, నరసింహ, కొండ యాకయ్య, లాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : ప్రపంచ మానవాళిని అసమానతలు లేని దోపిడీ రహిత నవ సమాజం వైపు నడిపిన గొప్పవైతాళి కుడు కార్లు మార్క్స్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కొనియాడారు. మరిపెడ మండల కేంద్రంలో కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తన తాత్విక శాస్త్రీయ సిద్ధాంతంతో ప్రపంచ గమనానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించి సమసమాజం ద్వారానే మానవాళికి దోపిడీ ఆసమానతల నుండి విముక్తి కలుగుతుందని శ్రమైక సౌందర్యం విరాజిల్లుతుందని శాస్త్రీయంగా విశ్లేషించిన శాస్త్రవేత్త మార్క్స్ అని నేటి ప్రపంచానికి మార్క్స్ పెట్టుబడే గ్రంథమే గమనాన్ని చూపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్, ప్రబీష్ లు పాల్గొన్నారు

గార్ల : దోపిడి దారుల దోపిడి ముసుగును తన విప్లవ సిద్ధాంతంతో తొలగించి ప్రపంచానికి వెలుగునిచ్చిన మహనీయులు కారల్ మార్క్స్ అని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. అద్వితీయ దార్శనికుడు,మానవతావాది కారల్ మార్క్స్ సిపిఎం అధ్వర్యంలో స్థానిక మంగపతిరావు భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ సునీతమైన పరిశీలన, హేతుబద్ధమైన విశ్లేషణ, శాస్త్రీయమైన పరిష్కారం మార్క్స్‌ను ప్రపంచంలో మిలీనియం మేధావిగా నిలబెట్టాయని అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు రేఖం శ్రీనివాస్, శీలంశెట్టి పూర్ణ, మైస అశోక్, బాదం రాజేష్, రోహిత్, ప్రశాంత్, ఏర్పుల రాహుల్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ



నవతెలంగాణ-నర్మెట్ట

పేదప్రజల డబుల్ బెడ్ రూం లు పంపిణీ చేసిన ఘనత కేసిఆర్‌దే అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. మంగళవారం నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నివాసంలో నర్మెట్ట మండలంలోని వెల్దండ గ్రామస్థులు 50 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పట్టాలను, ఇంటి తాళలను అందజేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ వెల్దండ గ్రామస్థులకు దాదాపు 2 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నామని, అదే విధంగా ఆ గ్రామంలో 2 కోట్ల రూపాయలతో అర్ అండ్ బీ ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేపించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టా వున్న సొంత భూముల్లో వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి 3లక్షల రూపాయలు మంజూరు చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ నర్ర వెంకట్రమణ రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ గౌస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చింతకింది సురేష్, ఎమ్మార్వో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మంకేన ఆగిరెడ్డి, ఆర్ఐలు సాయిబాబా, వంశీ, బొమ్మకూర్ సర్పంచులు శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి వంగ రవి, గ్రామశాఖ అధ్యక్షులు భైరగొని రవీందర్, సీనియర్ నాయకులు ఇట్టబోయిన రమేష్, బావండ్లపల్లి రాజు, పండుగ మల్లేష్,నిమ్మనబోయిన మల్లేష్, గద్దల కిరణ్, పిట్టల నరేష్, భూక్య జీవన్ మరియు వెల్దండ గ్రామస్థులు పాల్గొన్నారు.

సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

మన్నెగూడెం సర్పంచ్ జడిగల వెంకట్రాములు పైచర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ కూరాకుల సునీత రామకృష్ణ, మూడో వార్డు సభ్యులు సోమయ్య, ఐదవ వార్డు సభ్యులు బొమ్మగంటి అనసూయ వెంకన్నలు కోరారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ముందు టైర్లను తన సొంత ట్రాక్టర్‌కి అమార్చుకున్నారన్నారు. స్మశాన వాటిక భూమిని తన పేరుపై రాయించుకు న్నారన్నారు. గ్రామంలో నివాసం ఉండకుండా మహబూబాబాద్‌లో ఉంటూ గ్రామాన్ని పట్టించుకోవడంలేదన్నారు. ఈజీఎస్‌లో రెండు లక్షల పైగా అవినీతికి పాల్పడ్డారని అన్నారు. గ్రామ నిధులను అభివృద్ధికి ఉపయోగించకుండా దుర్వినియోగం చేస్తున్నాడన్నారు. గ్రామ అభివృద్ధి కుంటుపడి పరిశుభ్రత లోపించిందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సర్పంచ్ పై విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మగంటి వెంకన్న, బొమ్మగంటి శ్రీను, నాగ మల్లేష్, బంటు రవి, వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ

నవతెలంగాణ-జనగామడెస్క్

మండల కేంద్రంలో వికలాంగులకు జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రై సైకిల్ పంపిణీ ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథి హాజరై మంగళవారం ట్రైసైకిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ ఉపేందర్రెడ్డి, సర్పంచులు గణపతి శ్రీపాల్ రెడ్డి, ఎంపిటిసి సిద్దులు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి, చైర్మన్ సంపత్, గంగాధర్, విష్ణు, శ్రీహరి, వెంకటేష్, నరసయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టర్లతో కుమ్మకైన అధికారులు

నిధులు నీళ్లపాలు - గ్రామంలో నాసిరకం రోడ్లు



నవతెలంగాణ-గంగారం

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం నుండి కామారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి (బిటి రోడ్డు) ఒక కిలో మీటరు మేర ధ్వంసం కావటంతో అట్టి రోడ్డును 42 నలభై రెండు లక్షల భారీ వ్యయంతో పునరుద్దరణ పనులు అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడు చేపట్టారు. కేవలం వారం రోజుల్లో పనులు పూర్తి చేసి చేతులు దులిపేసుకున్నాడు. ఇంకేముంది ఆ రోడ్డు పై పోసిన డాంబర్ తారు పూర్తిగా కంకర మీద కాకుండా మట్టి పై పొయటంతో అట్టి బిటి వాహనాల రాక పోకలకు తెప్పలు తెప్పలుగా లేచి పోతుండటంతో స్థానికులు గమనించి రోడ్డు మరమ్మత్తులు చేసే క్రమంలో పర్యవేక్షించాల్సిన అధికారులు కాసుల కక్కుర్తితో కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి ప్రజా ధనాన్ని నిలువున దోచుకొని ప్రజా రవాణా వ్యవస్థను కూడా అస్తవ్యస్తం చేస్తున్న సదరు సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ అధికారి, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు పోషకాహారాన్ని అందిస్తున్నాయని అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌసియా అన్నారు. మండలంలోని అరిపిరాల గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మానుకోట మహిళ,శిశు మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.దానిలో భాగంగా అంతర్జాతీయ చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు, చిన్నారుల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. లబ్ధిదారులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏం.రవి, ఉపసర్పంచ్ రాజు, నడిగడ్డ అశోక్, అంగన్వాడి టీచర్లు పద్మ, సుజాత, ఇందిరమ్మ, మంజుల, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

మూలకు పడ్డ జీపీ ట్రాక్టర్ - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కొత్తగూడ


గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు, మొక్కలకు నీరు, ఇతర పనులకు వినియోగించడానికి ప్రభుత్వం ట్రాక్టర్లను కొనుగోలు చేసింది. వాటి ఫైనాన్స్ పూర్తి కాకముందే పూర్తిగా ధ్వంసమై పక్కన పడేసిన పరిస్థితి నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చెరువు ముందుతండ గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్ మరో ట్రాక్టర్ ఢీకొనడంతో చెడిపోయింది.అప్పటి నుండి వాడకుండా పక్కన పడేశారు. ట్రాక్టర్ నడుస్తున్నట్లు జీపీఎస్‌లో ఉన్నతాధికారులకు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ట్రాలీ టైర్ తీసివేసి కర్రల పై ఉంచారు. దీంతో రెండు తుప్పు పట్టే స్థాయికి చేరుకున్నాయి. ఈ విషయమై చరవాణి ద్వారా పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా రిపేర్ చేయించడానికి నిధులు సరిపోవడం లేదని రెండు రోజుల్లో రిపేర్ చేయిస్తామన్నారు.






నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్, జనగామ, ములుగు
బుధవారం 15.03.2023







జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని పొంగులేటి, కోరం క్యాంపు కార్యాలయం నందు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా నిర్వహించిన జన్మదిన వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు రమణమ్మ, కృష్ణవేణి, మణి, వెంకన్న, నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి, రాసమల్ల నాగేశ్వరరావు, సంకు సత్తిరెడ్డి, నందగిరి భద్రయ్య, సుమన్, అరుణ్, వెంకటేశ్వర్లు, బుడియాబాబు, రామారావు, శ్రీను, రమేష్, క్రాంతి, వినయ్, సతీష్, నరేష్, యాదగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ దేవికి ఎమ్మెల్యే రాజయ్య ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జనగామడెస్క్



మండల కేంద్రంలో హరిజనులు ఎల్లమ్మ తల్లి పండుగ సందర్భంగా ఎల్లమ్మ తల్లి గుడికి తెలంగాణ తొలిమాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేతుల మీదుగా 10000 రూపాయలు జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిలు మంగళవారం కులపెద్దలకు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు గణపతి, శ్రీపాల్ రెడ్డి, ఎంపిటిసి సిద్దులు ,నర్సయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి, విష్ణు, సంజీవ, రాజయ్య పాల్గొన్నారు.

బంగారం వెండి చోరీ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బంగారం వెండి చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. నెల్లికుదురు ఎస్సై రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం నెల్లికుదురు మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కనకం సోమయ్య సోమవారం తెల్లవారుజామున వేములవాడ వెళ్లారని కానక సోమయ్య ఇంట్లో తన బిడ్డ తోట సంధ్య రాణి, అల్లుడు సంపత్ కుమార్ ఇంటి వద్ద ఉన్నారని తెలిపారు. బిడ్డ సంధ్యారాణి అల్లుడు సంపత్ కుమారులు వరంగల్ హాస్పిటల్ నిమిత్తం అదే రోజు వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి చేరుకొని చూసేసరికి ఆ ఇంటికి తాళాలు పగలగొట్టి ఉన్నాయని భయాందోళన పడ్డారు. వెంటనే కనుక సోమయ్యకు ఫోన్ చేసి ఫోన్‌లో వివరాలు తెలిపారు. వేములవాడలో ఉన్న కనకం సోమయ్య వెంటనే తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి బంగారం, వెండి చోరీ అయిందని తెలిపారు. బంగారు గాజులు 6, ఒక రింగు మొత్తం నాలుగున్నర తులాల బంగారం 40 తులాల వెండి దొంగతనం జరిగిందని గుర్తించి వెంటనే మంగళవారం నెల్లికుదురు పోలీస్ స్టేషన్లో కనకం సోమయ్య మంగళవారం ఫిర్యాదు చేశారని నెల్లికుదురు ఎస్ఐ తెలిపారు. ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం

నవతెలంగాణ-పెద్దవంగర



చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని సర్పంచ్ ధరావత్ రాజేందర్ నాయక్, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత అన్నారు. మంగళవారం మానుకోట మహిళా శిశు మాసోత్సవాల్లో భాగంగా జయరాం తండా, పోచంపల్లి అంగన్వాడీ కేంద్రాల్లోని గర్భిణీ స్త్రీలు, బాలింతలకు చిరుధాన్యాల్లో ఉండే పోషక విలువలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో చిరుధాన్యాల వినియోగం మరింత పెరుగుతుందన్నారు. వాటి విలువను ప్రజలకు వివరించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గతంతో పోలిస్తే మన ఆహార అలవాట్లలో మార్పు రావడం వల్ల చిరుధాన్యాల వాడకం క్రమంగా తగ్గిందన్నారు. దీనివల్ల మధుమేహం, రక్తపోటు లాంటి జీవనశైలి వ్యాధులు పెరిగిపోయాయని చెప్పారు. గతంలో మాదిరిగా చిరుధాన్యాలను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే చిరుధాన్యాల ఆహారాన్ని అలవాటు చేయాలని సూచించారు. బాల్యవివాహాలు, స్త్రీల పట్ల వివక్షత, ఆడపిల్లల సామాజిక ఎదుగుదలకు సంబంధించిన పలు అంశాల గురించి వివరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు బరువు కొలిచే డిజిటల్ యంత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బానోత్ విజయ, పడమటి తండా పంచాయతీ కార్యదర్శి పావని, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ వెంకన్న, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

మా ప్రాణాలకు రక్షణ ఏది..?

ఎఫ్ఎస్ఓ, ఎఫ్‌బిఓలు విధుల బహిష్కరణ - ఎఫ్ఆర్ఓ తీరుపై సిబ్బంది మండిపాటు



నవతెలంగాణ-కొత్తగూడ

మా ప్రాణాలకు రక్షణ ఏదని అటవీ శాఖలో పని చేస్తున్న ఎఫ్ఎస్ఓ లు , ఎఫ్ బీఓలు విధులు బహిష్కరించి మండలకేంద్రంలోని అటవీశాఖ కార్యాలయ సమీపంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడ్వాయి, కొత్తగూడ మండలాల సరిహద్దు ప్రాంతంలో గొత్తి కోయల పోడు భూముల్లో కందకాలు తీస్తుండగా మారనాయుదాలతో దాడికి యత్నించిన విషయంపై యూనియన్ నాయకులకు వివరించారు. రేంజ్ అధికారి కింది స్థాయి సిబ్బందిపై చేస్తున్న ఒత్తిడి గురించి తెలిపారు. పోడు భూముల స్వాధీనం కోసం పంపిస్తాడు సమస్యలు వస్తే ఫోన్ కూడా మాట్లాడ కుండా సిబ్బందిని నిర్లక్ష్యంగా వదిలేస్తాడని ఎస్ఆర్వోపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సిబ్బందికి ఎఫ్ఎర్వోకు ముదురుతున్న వివాదం తెలుసుకుని ఎఫ్‌డిఓ చంద్రశేఖర్ సమన్వయం కుదిర్చే ప్రయత్నం చేశాడు. ఎటువంటి సమస్యలు లేకుండా డీఎఫ్ఓ తమకు హామీ ఇవ్వాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో అటవీ శాఖ సిబ్బంది మధ్య వివాదం తీవ్ర స్థాయికి చేరుకునే ప్రమాదం ఉన్నట్లు చర్చ సాగుతోంది.

కంటి వెలుగు ప్రపంచంలోనే అతిపెద్ద ఐ స్కీనింగ్ పథకం : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్ ఘన్‌పూర్

కంటి వెలుగు ప్రపంచంలోనే అతిపెద్ద ఐ స్కీనింగ్ పథకమని, కంటి వెలుగు రెండో విడుతలో వంద రోజుల్లో కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేసేందుకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలో చాగల్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి ఆధ్వర్యంలో వైద్య శాఖా అధికారులతో కలిసి ప్రారంభించారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్, ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటి వెలుగును తెచ్చినట్లు వివరించారు. ఈపథకం దేశంలో ఎక్కడాలేదని అన్నారు. వైద్యుడు దైవంతో సమానమని ప్రతీ ఒక్కరూ సమాజ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.కరోనా కష్టకాలంలో వైద్య వత్తిలో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేశారని అభినందించారు. అలాగే కంటివెలుగును విజయవంతం చేసి, గిన్నిస్ రికార్డు దిశగా తమ సాయం అవసరమన్నారు. 2018 తొలి విడతలో 9887గ్రామాల్లో కోటికి పైగా కంటిపరీక్షలు నిర్వహించి, 54లక్షల మందికి అద్దాలు అందించి, కార్పొరేట్ స్థాయి దవాఖానాల్లో అవసరమైన ఆపరేషన్లు ఉచితంగా చేయించినట్లు తెలిపారు. రెండో విడతలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా వ్యవహరిస్తూ పనిచేయాలని సూచిస్తూ, 18ఏండ్లు పైబడిన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ గుజ్జరి రాజు, ఎంపిటిసి కనకం స్వరూప, గణేష్, ఉప సర్పంచ్ పొన్న రజిత రాజేష్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, గ్రామ శాఖా యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను మార్చాలంటే పోరాటలే సరైన మార్గం

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రపంచ చరిత్రను మార్చాలంటే దానికి కార్మిక, కర్షక వర్గ పోరాటాలే సరైన మార్గమని ఎలుగెత్తిచాటిన మహనీయుడు కారల్ మర్క్స్ అని అఖిలభారత రైతు కూలీ సంఘం మండల ప్రధానకార్యదర్శి యాదగిరి యుగంధర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి ఎప్పటికి మార్క్సిజమే ముందుకు నడిపించగలదని చరిత్ర నిరూపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, సువర్ణపాక నర్సయ్య, శారద, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ పంట సాగు పై అవగాహన అవసరం

ఐటీడీఏ పిఓ అంకిత్

నవతెలంగాణ-ములుగు



జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఐటిడిఎ పిఓ అంకిత్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఉద్యానవన శాఖ కేఎస్ బయో సైన్స్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐటీడీఏ పిఓ అంకిత్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట జిల్లాలో 1250 ఎకరాల్లో ఇప్పటివరకు జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్నారని వివరించారు. దైనందిక జీవితంలో మనుషులకు వంటనూనెలు ఎక్కువ వినియోగించుకుంటున్నారని అందుకు జిల్లాలో రైతులు ఆయిల్ ఫాం పంటపై అవగాహన పెంచుకొని ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా ఆయిల్ ఫామ్ పంటలు వేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కేఎస్ బయో సైన్స్ ఎండి సుధా రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట సాగు విధానాలు ప్రతి రైతుకు అవసరమన్నారు. ఆయిల్ ఫామ్ చెట్టు యొక్క వయసు 30 సంవత్సరాలు పెంచుకోవచ్చు అన్నారు. ఆయిల్ ఫామ్ చెట్ల నుండి వచ్చే గెలల ద్వారా పామ్ ఆయిల్ వస్తుందని ప్రతి రైతు ఎకరానికి మూడు లక్షలు వరకు దిగుబడి తీయచ్చని సూచించారు. త్వరలో ములుగు జిల్లాలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. రైతులు అడిగిన ఆయిల్ ఫామ్ పంట విధానాల పై నివృత్తి చేశారు. ఈసందర్భంగా భారతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన సంస్థ పెదవేగి శాస్త్రవేత్త డాక్టర్ యంవి ప్రసాద్ పవర్ పాయింట్ ప్రొజెక్టర్ ద్వారా రైతులకు ఆయిల్ ఫామ్ పంట యొక్క వివరాలు సాగు విధానాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజ్ ఏర్పాట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు తనిఖీ చేసిన కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ



జిల్లాలో ప్రారంభంకానున్న మెడికల్ కాలేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. జనగామ పట్టణంలోని ప్రభుత్వ ఎబివి, డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజ్ ఏర్పాట్ల కోసం పీజీ బ్లాక్, ఫిజిక్స్ బ్లాక్‌లలో కలిపి ఎనిమిది రూములను కేటాయించారు, అట్టిపనులను, తరగతుల నిర్వహణ తదితర అంశాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఆయా అంశాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. కాలేజీ ఏర్పాటు కోసం మౌలిక వసతుల కల్పన సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం బుధవారం రోజు నుండి ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరము పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లు తనిఖీ చేశారు. రూములలో టేబుల్స్, విద్యుత్తు, త్రాగునీరు సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇప్పటికే పలుదాఫాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించామని పరీక్షల సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ బి. శ్రీనివాస్, డాక్టర్ సుగుణాకర్ రాజు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలరావు, ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నర్సయ్య, పరిపాలన అధికారి సులేమాన్, స్థానిక తహసిల్దార్ బి.రవీందర్ ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదవాడికి న్యాయం కల్పిస్తాం

ఇనుగుర్తి, అయ్యగారిపల్లి గ్రామాలలో హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



ఇనుగుర్తి,అయ్యగారిపల్లి గ్రామ పంచాయతీలలో డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డా.మురళి నాయక్ హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు ప్రతి పేదవాడికి న్యాయం జరిగింది, కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ప్రతి పేదవాడు ఇందిరమ్మ ఇళ్లలోనే నివసిస్తున్నారు.బీఆర్ఎస్ డబల్ బెడ్ రూమ్‌ల దొంగ హామీలు ఇచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, ప్రజలు బీఆర్ఎస్ మాయమాటలు నమ్మద్దు అని ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని, ఎంతోమంది విద్యార్థుల త్యాగాల వల్ల వచ్చిన తెలంగాణ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలు వారి అరాచకాలకు,దౌర్జన్య పాలనకు ఎన్నో కుటుంబాలు నష్టపోయారని, విద్యార్థులు ఉద్యోగాలు లేక రోడ్డున పడి మధ్యానికి బానిసలుగా మారారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు నష్టం కలిగించే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని ఇల్లు స్థలాలు ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇల్లు నిర్మించుకోవడానికి ఇస్తామని రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రైతులకు ప్రతిపంటకు గిట్టుబాటు ధర అందిస్తామని కాంగ్రెస్ పార్టీనే ప్రజల కష్టాలను తీర్చే పార్టీ అని,తమ హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరుపున బోరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, మండల అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,నెల్లికుదుర్ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, సింగల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, ఆర్యవైశ్య కేసముద్రం మండల కార్యదర్శి కురెళ్లి సతీష్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ చందు,కోమటిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం పాల్గొన్నారు.


వివిధ పనులను పరిశీలించిన జెడ్పీ చైర్మన్ కుసుమ

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలంలోని పత్తి పల్లి గ్రామ సమీపంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి జెడ్పీచైర్ పర్సన్ కుసుమజగదీష్ దర్శించుకున్నారు.దేవాలయ పూజారి లాకావత్ రాణా ప్రతాప్ వారి చేత రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజ చేసి పాలాభిషేకం చేయించారు. అనంతరం సహజసిద్ధంగా ఏర్పడిన జల ధారను పరిశీలించి చుట్టున్న పరిసరాలను పరిశీలించారు. మండలంలోని పత్తిపల్లి, పొట్లాపూర్, జగ్గన్నపేట, చిన్న గుంటూరుపల్లి, కొడిషల కుంట, పరిధిలో ఉన్న గొలుసు కట్టు చెరువులను రామప్ప నుండి రంగ రాయ చెరువుకు పైపు లైన్ ద్వారా వెళ్తున్న నీటిని సమీపంలోని చెరువులకు మళ్ళించే విధంగా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ డిఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము అదిరెడ్డి, భూక్య మురళి, నునేటీ సాంబయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ఆకారపు జగన్, పొడిశెట్టి మహేందర్, గ్రామపార్టీ అధ్యక్షులు ధరమ్ సోతు శ్రీనివాస్, అజ్మీరా రమేష్, వార్డు సభ్యులు నాంపల్లి గణేష్, హట్కారు హేమ లాల్,కంకణాలు నరేష్, భాస్కర్, ఓదెలు మహేందర్ రావు,కుక్కల బిక్షపతి, సముద్రాల రమేష్, పొడి శెట్టి సదయ్య, మహమ్మద్ నజీరోదిన్, కొర్ర రమేష్,సోషల్ మీడియా ఇంఛార్జి జాటోతు జితేందర్ బైకాని ఓదెలు,నేరెళ్ల శంకర్, గడ్డ మీది భాస్కర్, బల్గురి నవీన్ పాల్గొన్నారు.

హరిహర క్షేత్రాన్ని దర్శించుకున్న జిల్లా పరిషత్ చైర్మన్...



గోవిందరావుపేట : మండల కేంద్రంలోని హరిహర క్షేత్రాన్ని మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీస్సులు పొంది స్థానికులతో మాట్లాడారు. ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందని అన్నారు. ప్రజల్లో దైవభక్తిని పెంపొందించేందుకు మహానుభావులు ఇలాంటి ఆలయ నిర్మాణాలను చేయాలని అన్నారు. ప్రముఖ వైద్యులు గాంధీ, ఆలయ పునః ప్రతిష్ఠాపన కమిటీ సభ్యుల ఆలయాన్ని సందర్శించి దేవాలయలో ప్రత్యేక పూజలు చేసి దేవతా మూర్తుల విగ్రహాలను పరిశీలించి, నవగ్రహ విగ్రహాలను పరిశీలించారు. ప్రముఖ వైద్యులు గాంధీ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. కుసుమ జగదీష్ ఆలయం నిర్మాణానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని ప్రముఖ వైద్యులు గాంధీకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు సురపునేని సాయి కుమార్, ఎమ్మార్వో అల్లం రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, గోవిందరావుపేట మీడియా కన్వీనర్ పృథ్వీరాజ్ ఉట్ల, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ హనుమంతరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందరావుపేట అక్కినపల్లి రమేష్, చల్వాయినాం పూర్ణచందర్, బుసాపూర్ కేదారి, కర్లపల్లి వీనరేందర్,ముత్తాపురం కే.సమ్మయ్య, సర్పంచ్లు మోహన్ రాథోడ్, ఈక అంజిబాబు, శ్రీలత,వాగా, దూడపాక రాజేందర్, సీనియర్ నాయకులు అజ్మీర సురేష్,ఉట్ల మోహన్, డాక్టర్ హేమాద్రి,ఎస్ శ్రీనివాస్ రావు,సంజీవ,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు బొల్లం ప్రసాద్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ లకావత్ చందులాల్, గోవిందరావుపేట మండలం మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ రావు, హనుమ,బిక్కు, సారయ్య, స్వామి, శ్యామ్, మహిళలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం సాధించుడే కాన్షీరాంకు ఘననివాళి

బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు

నవతెలంగాణ-మరిపెడ



ఎనభై ఐదు శాతం ఉన్న బహుజనులు కూడి రాజ్యాధికారం సాధించుడే మాన్యశ్రీ కాన్షీరాం గారికి ఘనమైన నివాళిఅని, ఆ దిశగా యువత ఉద్యమించాలని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు పిలుపు నిచ్చారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో బిఎస్పీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి అధ్యక్షతన కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐనాల పరశురాములు కాన్షీరాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడారు. భారతదేశ సామాజిక వ్యవస్థలో అక్షరానికి,సంపదకు,అధికారానికి దూరంగా నెట్టివేయబడ్డ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను ఏకం చేయడానికి, బహుజన మహనీయుల సిద్ధాంతాన్ని ప్రజలకు చేరువచేయడానికి,వ్యక్తిగత జీవితాన్ని త్యాగంచేసి,కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేపట్టి, ఉద్యోగులను, మేధావులను, విద్యార్థులను, ప్రజలందరిని ఏకం చేసిన దేశ నాయకులు మాన్యశ్రీ కాన్షీరాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ కోశాధికారి కొండ్రు పరశురాములు, బిఎస్పీ మహిళ అసెంబ్లీ మహిళ కన్వీనర్ జినక సువార్త, బిఎస్పీ నాయకులు జినక పరశురాములు, ఇస్లావత్ నాగన్న, కట్ట రాములు, జినక జామూర్తి, భాషిపంగు గురువయ్య, ఎడెల్లి శ్రీను, రాములు, వీరయ్య వీరభద్రం, రవి, తీగల పూలమ్మ, ఎల్లమ్మ, జిన్న ఉపేంద్ర, కట్ట వెంకటమ్మ అనెపర్తి ఎల్లమ్మ, జిన్న మాధవి తదితరులు పాల్గొన్నారు.

పాత పోచారాన్ని జీపీగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని పాతపోచారం గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తెలంగాణ యాదవ మహసభల జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు డిమాండ్ చేశారు. పాతపోచారం గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామస్థులు ఎంపిడివో రవీందర్, తహశీల్దార్ రాము, ఎంపీపీ మూడ్ శివాజీ చౌహాన్‌లకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా రేషన్ బియ్యం కోసం 2 కీ.మీ. దూరంలో ఉన్న కొట్యానాయక్ తండాకు వెళ్లాల్సిన దుస్థితి ఉందని అన్నారు. ఆసరా పెన్షన్‌ల కోసం వృద్దులు, వికలాంగులు, ఒంటరి మహిళలు 2కి.మిల దూరంలో ఉన్న కొత్త పోచారం గ్రామానికి వెళ్తున్నారని అవేదన వెలిబుచ్చారు. గ్రామపంచాయతీ పన్నుల పరంగా పాత పోచారం గ్రామ ప్రజలు అత్యధికంగా పన్నులు కడుతున్న గ్రామ పంచాయతీకి నిధుల పరంగా సహకరిస్తున్నప్పటికి అంతర్గతంగా అభివృద్ధికి నోచుకోవడం లేదనిఅన్నారు. స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియా దృష్టి సారించి నూతనంగా పంచాయతీ ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బయ్య సురేష్, జక్క పుల్లారావు, అద్దంకి శ్రీ, బండి హరీష్, రేకం మహేష్, భట్టు రమేష్, బాలకృష్ణ, నరేష్, పవన్, పాషా, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-గార్ల

గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెలను తక్షణమే పంపిణీ చేయాలని సంఘం సొసైటీ చైర్మన్ వడ్డేపూడి మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో మంగళవారం జరిగిన గొల్ల కురుమల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో కొద్ది మందికే గొర్రెలు పంపిణీ చేశారని ప్రభుత్వం వెంటనే రెండో విడత గోర్రెలను మంజూరు చేయాలని కోరారు. గొర్రె కాపర్లు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రె కాపులకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గొర్రెల మందలను ఉంచేందుకు ప్రభుత్వం ద్వారా షెడ్లు మంజూరు చేసి, ఉచితంగా దాణా అందించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు జడ శ్రీనివాస్, జవాజి శ్రీను,ఎర్రగడ్డ కొండలరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో తెరచాటు రాజకీయాలు

రెడ్డి రాజకీయాలకు తెరలేపిన పొంగులేటి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బీఆర్ఎస్ పార్టీ నుండి బయటికి వచ్చి నూతన పార్టీ పెట్టడానికి సిద్ధంగా ఉన్న మాజీ ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో పోటీకి సిద్ధంగా ఉండి తెర వెనుక చాప కింద నీరు లాగా రాజకీయ నాయకులను తన దగ్గరికి చేర్చుకుంటున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ఎర్రబెల్లి దయాకర్ రావుకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారందరినీ తన దగ్గరికి రప్పించుకోవడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలంలోని అమ్మాపురం ఎంపిటిసి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దం విక్రమ్ రెడ్డిని ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి మంగళవారం పిలిపించుకొని రాజకీయ సమీకరణాలు జరిపినట్లు తెలుస్తోంది. మంగళవారం ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి 'నవతెలంగాణ' ప్రతినిధితో మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీ పెట్టిన ఏ పార్టీలో చేరిన అతనితో పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

నేటి నుండి ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఇంటర్ విద్యార్థులు జాగ్రత్త ! పరీక్ష కేంద్రానికి కొంచెం ముందుగానే చేరుకుంటే మంచిది. కాస్త ఆలస్యమైతే ఆ పరీక్ష రాసే అవకాశం కోల్పోవచ్చు. పరీక్షా కేంద్రానికి ఉదయం 8 : 20 కే చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని 9 తర్వాత నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను లోపలికి అనుమతించబోమని అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి.ఈనెల 31 వరకు పరీక్షలు జరగనున్నాయి. బచ్చన్నపేట మండలం నుండి ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ స్కూల్ నుండి మొత్తం 257 మంది విద్యార్థిని విద్యార్థులకు 6 గురు విద్యార్థినిలు పరీక్ష ఫీజు చెల్లించ లేనందున మిగతా 251 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మండల కేంద్రం నుండి బాలికలు 175 కాగా బాలురు 76 మంది ఎగ్జామ్స్ రాయనున్నట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కష్ణవేణిలు తెలిపారు.

విద్యార్థులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు : జనగామ డిపో మేనేజర్ వెల్దండి జోష్ణ

ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మండల కేంద్రం నుండి జనగామ బస్టాండ్ వరకు ఉదయం ఎనిమిది గంటల లోపు విద్యార్థిని విద్యార్థులు చేరుకునే విధంగా ఆర్టిసి బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సేవలు పరీక్షలు అయిపోయేంతవరకు కొనసాగుతాయని ఇందులో రెగ్యులర్ సర్వీసులు రెండు బస్సులు కాగా రెండు బస్సులను అదనంగా పంపించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బిజెపి మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్లో మండల బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టు నివసిస్తూ తేజ రాజు మాట్లాడారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాల లీకేజీకి నిరసనగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం కోసం బిజెపి పిలుపు కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని ఉదయం 5 గంటలకే పోలీసులు ఇళ్లలోకి వచ్చి ముందస్తు అరెస్టు చేసి పసర పోలీస్ స్టేషన్‌కి తరలించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది తెలంగాణ నిరుద్యోగుల యువకుల విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న ఉద్యోగాలకు సంబంధించిన పరీక్ష పత్రాలు లీక్ కావడాన్ని తీవ్రంగా ఖండించునామన్నారు.వందలాది మంది యువకులు విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో ఉద్యోగ ఖాళీలను గుర్తించి ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడంలో ఘోరంగా విఫలమైన ఇచ్చిన నోటిఫికేషన్‌లో సైతం తప్పుడు ప్రశ్నలు నియమాలు నిబంధనలను తప్పుల తడకాగా మార్చి గ్రామీణ పేద విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురి చేయడమే కాకుండా చివరకు కనీసం ప్రశ్న పత్రాలు రక్షించడంలో తమ చేతగాని తనన్ని అలసత్వాన్ని బహిర్గతం చేశారు, బిజెపి ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన నియామకాల ప్రక్రియలో పరీక్ష పత్రాల లీక్ అవడాన్ని భారతీయ జనతా పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్పీఎస్ సీ చేర్మన్ జనార్ధన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని ప్రశ్న పత్రాల లీక్‌లో నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా సెక్రెటరీ బద్దం జనార్ధన్, జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి రమేష్, కోశాధికారి బైరి మహిపాల్ రెడ్డి, పసుపులేటి కిరణ్ మనోహర్, కిషోర్ లు పాల్గొన్నారు.

సమ్మిగౌడ్ ఫౌండేషన్ సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే, నిరుద్యోగుల మధ్య అత్యధిక పోటీ ఉండటంతో కోచింగ్ సెంటర్‌లల్లో శిక్షణ తీసుకొననదే ఉద్యోగం సాదించలేని పరిస్థితి.అలాంటి పరిస్థితుల్లో కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంద వీరయ్య కుమారుడు మంద ప్రవీణ్ పి.జి.బి.ఇడి పూర్తి చేసి గురుకుల టీచర్ ఉద్యోగం కోసం కోచింగ్‌కు వెల్దామంటే డబ్బులు లేని పరిస్థితుల్లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మెన్ సమ్మిగౌడ్‌ను సంప్రదించి ప్రవీణ్ కుటుంబ నేపథ్యం, విద్యా వివరాలు తెలియజేయగా, చదువుకునే వారికి పేదరికం అడ్డుకాదు,నీ కోచింగ్ కు అవసరమయ్యే పూర్తి ఖర్చు భరిస్తానని వెంటనే హైదరాబాద్‌లో బాసర కోచింగ్ సెంటర్‌లో 20,000 రూపాయలు చెల్లించారు.తద్వారా ప్రవీణ్ కోచింగ్ సెంటర్‌లో జాయిన్ అయ్యి కోచింగ్ తీసుకుంటున్నారు.ఇలా సహాయం చేయటం పట్ల ప్రవీణ్ ఆనందం వ్యక్తం చేస్తూ నాలాంటి పేద వాళ్ళను ప్రోత్సహించటం పట్ల సమ్మన్న దాతత్వాన్ని చాటుకున్నారు. ఇలాంటి మంచి మనసున్న వ్యక్తి సమాజంలో ఇంకా ఎంతో మందికి సహాయం చేసేలా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ సహాయం చేసిన దానిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సంపాదించి ప్రవీణ్ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సహాయానికి ఉప్పరపల్లి గ్రామ ప్రజలు, కాలనీ వాసులు సహాయం చేయడం పట్ల సహదయులు, మంచి మనసున్న సమ్మిగౌడ్ అని కొనియాడారు.

దేశ రాజకీయచరిత్రలో జనసేన మైలురాయి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దేశ రాజకీయ చరిత్రలో జనసేన పార్టీ మైలురాయిగా నిలిచిందని జనసేన పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గాదె పృథ్వి అన్నారు. జనసేన పార్టీ పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని మోడల్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా అవిష్కరించారు. అనంతరం జనసైనికులు డివిజన్ కేంద్రంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పథ్వీ మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థలో నూతన శకానికి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శంఖం పూరించారని పేర్కొన్నారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ అనే నినాదంతో సామాన్య యువతకు పెద్ద పీట వేస్తూ కొత్తతరానికి భీజం వేస్తున్నారని అన్నారు. దేశ సమగ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల యువతను బాధ్యతయుతంగా మార్చారని వ్యాఖ్యానించారు. ఒక్కడిగా మొదలై ఉభయ తెలుగు రాష్ట్రాల యువతను ఏకం చేశారన్నారు. యువత రాజకీయాల్లో కీలకంగా ఉండాలని అధినేత ఆకాంక్షని తెలిపారు.పార్టీ స్థాపించిన పదేళ్లలోనే తెలుగు ప్రజల గుండెల్లో స్థిరత్వస్థానం పొందారని అన్నారు. యువత పట్ల పవన్ మక్కువతో ఉన్నారని, సొంత డబ్బులతో కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. మారుమూల ప్రాంతంలో పుట్టిన తనకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఇవ్వడమేగాక్ రానున్న ఎన్నికల్లో పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీకి అవకాశం కల్పించారన్నారు. తద్వారా నియోజకవర్గ మార్పు జనసేనతోనే సాధ్యమన్నారు.ప్రజాసమస్యలకై పోరాడుతూ అధినేత ఆశయ సాధనకై సైనికుడిలా పనిచేస్తానన్నారు.ఈకార్యక్రమంలో జనసైనికులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, విజయ్, ప్రశాంత్, అక్కినపల్లి సాయి, వినయ్, బన్నీ చెట్టే రాజేష్, పవన్, కట్ట రాజు, వినోద్, విశాల్, ఆసిఫ్, నితీష్, ముకేశ్ పాల్గొన్నారు.

టీడీపీ అందించిన సంక్షేమ పథకాలు గుర్తు చేస్తూ ఇంటింటికి సందేశం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యలమారెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజల కోసం ప్రగతి కోసం ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి రామచంద్రు, పార్లమెంట్ ఇంచార్జ్ అజ్మీర రాజు నాయక్, రాష్ట్ర పరిశీలకులు ప్రేమ్ చంద్ వ్యాస్‌లు మండల నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి విస్తత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అందించిన ప్రజాబివృద్ధి కార్యక్రమాలు గుర్తు చేస్తూ సభ్యత్వాలను అందజేశారు. టీడీపీతోనే పేదల అభ్యున్నతి సాధ్యమని రానున్న ఎన్నికల్లో టీడీపీని ప్రజలు ఆదరించాలని కోరారు.టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ సియం నారా చంద్రబాబు నాయుడు హయాంలో అనేక సంస్కరణలు,అభివృద్ధి కార్యక్రమాలు, అనేక పథకాలు ప్రవేశపెట్టారని, తెలంగాణ రాష్ట్రంలో 8 ఏండ్లలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని మరణించారని, నేడు కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు కత్తి సత్యం గౌడ్, పి. రమేష్, జితేందర్ అగర్వాల్, పరుచూరి సుజ్ఞాన ప్రసాద్, దశరథ్, రాంజీ, యాకూబ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టర్‌ను కలిసిన కుడా చైర్మన్



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ కలెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్య ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ మర్యాదపూర్వకంగా ప్రత్యేకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని సుందర్ రాజుయాదవ్ తెలియజేశారు.

విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సోమవారం రాత్రి 11కెవి విద్యుత్‌వైర్ తెగిపోయి మరొక విద్యుత్ వైర్లపైపడడంతో ఎంపీడీవో కార్యాలయం ముందున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీనిపై స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం ఉదయమే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ తెప్పించి, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఎట్టకేలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కావడంతో ప్రజలు ఊపశమనం పొందారు.

ఇండ్ల స్థలాలకోసం పేదల ఎదురుచూపు

జీవో 58 క్రమబద్ధీకరణ దరఖాస్తులకు కొర్రీలు - షరతులు లేకుండా క్రమబద్ధీకరణ..పట్టాలు ఇవ్వాలని డిమాండ్





నవతెలంగాణ-నర్సంపేట


పేదోడు తలదాచుకొనేందుకు జానెడు జాగ కరువైంది..యేండ్ల తరబడి అద్దె ఇండ్లల్లో, గుడిసెలు వేసుకొని తీవ్ర ఇక్కట్లకు లోనైతున్న పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూ మ్ ఇండ్లు ఆశనిపాతంగానే మిగిలింది..నేతల హామీలు ఎన్నికల స్టంట్‌గా మారింది..ప్రధానంగా పట్టణంలో దినసరి కూ లీలు, వివిధరంగాలలో పనిచేస్తున్న కార్మికులు, మధ్య తరగతి కుటుంబలకు చెందిన జనం సొంత ఇళ్లకల సాకారం అయ్యే దెప్పుడని ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ కొంత మేరకు కొత్త ఆశలు నింపింది..జీవో 58 ఇండ్లస్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియను 2020కి పొడిగించింది. ప్రభుత్వ స్థలాల్లో కొన్నేండ్లగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేదలకు కొంత ఊరటినిచ్చినా అమలులో అనేక చిక్కులు ఎదురుకానుంది. ఆస్తి పన్ను, కరెంటు బిల్లు, నల్లా పన్ను చెల్లింపు రశీదుల అనుసరించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని నిబంధన విధించింది. కొనేండ్లగా గుడిసెలు వేసుకొని నివాసంఉంటున్న పేదలు దరఖాస్తు చేసినా అధికారులు ఇంటినెంబర్‌లు కేటాయించలేదు. కరెంటు, నల్లానీరు వంటి కనీస సౌకర్యాల కల్పించలేదు. దీనివల్ల వరంగల్ గ్రేటర్ నగరం, నర్సంపేటవంటి పట్టణ ప్రాంతాల్లో వేలాది మంది గుడిసెవా సులకు పట్టాలకు నోచుకోలేకపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం వెంటనే ఈ నిబంధనను సడలించి భౌతికంగా పరిశీలన చేసి భేషరత్తుగా ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ లేదా నివేశన పట్టాలను ఇవ్వాలనే పేదలు డిమాండ్ చేస్తున్నారు.

2014 జూన్ 2 నాటికి 7,841 దరఖాస్తుల పరిశీలన..

2014 జూన్2 నాటికి ప్రభుత్వం క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వగా తాజాగా రాష్ట్ర కేబినెట్ తీసుకొన్న నిర్ణయంతో జీవో 58కి అనుబంధంగా జీవో 14ను జారీ చేసి 2020 నాటికి నివాసం ఉంటున్న వారికి క్రమద్దీకరణ చేయడానికి ధరఖాస్తు గడువును పొడిగించింది. దీనివల్ల మరో 20 వేల మందికి పైగా క్రమబద్ధీకరణ పట్టాలు చేతికందే అవకాశం ఉంది. ఇందుకు అధి కా రు లు వాస్తవ పరిశీలన చేస్తేనే ఈ జీవో పొ డ గిం పు కు అర్థంఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఆస్తి పన్ను, కరెంట్ బిల్లు, నల్లాపన్ను వంటి ఆధారాలు లేని పలు ప్రాంతా ల్లో హెూల్డ ర్ ఆఫ్ దిహౌజ్, లేదా పోలీసు కేసుల ఆధా రంగా నైనా ధృవీక రణ చేసి ధరఖాస్తులకు అవకాశం ఇవ్వాల్సి ఉంది. 2014 జూన్ 2 నాటికి అనేక ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాలల్లో గుడిసెలు వేసుకొని నివా సం ఉంటున్న పేదలు సీపీఐ(ఎం), సీపీఐ వామ పక్షాల ఆధ్వ ర్యంలో అనేక పోరాటాలు చేసి ధరఖాస్తులు చేశారు. వివిధ కారణాలు చూపిస్తూ వేలాది ధరఖాస్తులను రెవిన్యూ అధికా రులు తిరస్కరించారు.

వరంగల్ జిల్లాలో కేవలం 7,841 ధరఖాస్తులను మాత్రమే పరిశీలన పూర్తి చేసి క్రమబద్ధీకరణకు ఆమోదించారు. ఇప్పటి వరకు పట్టాలు జారీ చేయలేదు. వరంగల్ రెవిన్యూ మండల పరిధిలో 3,745 ధరఖాస్తులను పరిశీలన పూర్తి చేయగాఖిలా వరంగల్ మండలంలో 2,961, నర్సంపేట పట్టణంలో 635, గీసుకొండ మండలంలో 406, రాయపర్తిలో 4, వర్ధన్నపేటలో 1, సంగెంలో 4, పర్వతగిరిలో 72, నల్లబెల్లిలో 7, నెక్కొండలో 8 మాత్రమే అధికారుల బృందం పరిశీలన చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఇప్పటికైన పేదలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తిరష్కరించిన ధరఖాస్తులను పునపరిశీలన చేయాలని, ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలందరికి షరతులు లేకుండా క్రమద్దీకరణ పట్టాలు లేదా ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

గుడిసెలు వేసుకొన్న పేదలందరికి పట్టాలివ్వాలి :
చింతమల్ల రంగయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి



జీవో 58, 59 కింద 2020 నాటికి ధరఖాస్తుల అవకాశం ఇవ్వడం కోసం రాష్ట్ర క్యాబినెట్ తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగతీస్తున్నాం. ఈ జీవో కింద గతంలో వేలాది మంది పేదలు ధరఖాస్తులు చేశారు. వివిధ కారణాలు చూపిస్తూ అధికారులు ధరఖాస్తులను తిరష్కరించారు. పరిశీలన చేసిన ధరఖాస్తులపై చాలమట్టుకు నేటికీ పట్టాలివ్వలేదు. ప్రభుత్వ స్థలాల్లో వాస్తవానికి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలందరికి పట్టాలివ్వాలి. జీవోలో జారీ చేసిన నిబంధనలను సడలించాలి. వరంగల్ నగరం, ఇతర పట్టణ, గ్రామాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న పేదల ఇండ్లను పరిశీలన చేసి ధరఖాస్తులను స్వీకరించాలి. మాటలకు పరిమితం కాకుండా చేతల్లో పేదలకు పట్టాలిచ్చి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. ఇందుకోసం సీపీఐ(ఎం) పేదలకు అండగా నిలిచి పోరాడుతుంది.

కుటుంబాన్ని తీర్చేదిద్దడంలో మహిళా పాత్ర కీలకం

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర కీలకమని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఓసిటీలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన మహిళా క్రీడోత్సవాలకు ఎమ్మెల్యే నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, పునర్నిర్మాణానికి మహిళల సహకారం ఎంతో అవసరం అన్నారు.. మహిళలు ఇంటి తోపాటు ఎన్నో బాధ్యతలతో సతమతమవుతారని, వారు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపేందుకు ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణలత, కవిత, పద్మ, సువర్ణ, శిరీష, అరుణ, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి శ్రీనివాస్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చౌటపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం జనార్ధన్ తల్లి గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మతిచెందగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీ కార్యకర్తలు కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దామెర శాలయ్య, కుమార్, రాజు, దామెర దాసు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఒకపూట బడులు : ఎంఈవో

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం ముదురుతున్న ఎండ, ఉష్ణోగ్రతల వలన నేటి (బుధవారం) నుండి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి 1:00 లోపు పాఠశాలలను నిర్వహించనున్నట్లు మంగళవారం ఎంఈఓ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి ఉపాధ్యాయులు విధిగా బాధ్యతతో పాఠశాలకు చేరుకొని విద్యార్థులకు విద్యా పాఠాలు బోధించాలని అన్నారు .ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సమయపాలన పాటించి విద్యార్థుల విద్యాభివద్ధికి పాటుపడాలన్నారు.

టిఎస్‌పీఎస్ చైర్మన్ రాజీనామా చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

టిఎస్పిఎస్ పరీక్ష పత్రాలు లీక్ అయినా ఘటనకు బాధ్యత వహిస్తూ చైర్మన్ జనార్దన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయడమే కాక, అందుకు బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరి శెట్టి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా ఎదురు చూస్తున్న లక్షలాదిమంది తెలంగాణ నిరుద్యోగ జీవితాలతో ముడిపడి ఉన్న ఉద్యోగ సంబంధిత పరీక్ష పత్రాలు లీకు కావడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అందులో ప్రమేయం ఉన్న అధికారులందరినీ వెంటనేసస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో ఉద్యోగ ఖాళీలను గుర్తించి, భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడంలో ఘోరంగా విఫలమయ్యారని, టిఎస్పిఎస్ ఇచ్చిన నోటిఫికేషన్ లో సైతం తప్పులతడక ఇచ్చి గ్రామీణ పేదవిద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురి చేశారని ఆరోపించారు. కనీసం ప్రశ్నాపత్రాలను రక్షించడంలో అలసత్వాన్ని బహిర్గతం చేశారని ఎద్దేవా చేశారు.

బిజెపి పార్టీ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన నియామకాల ప్రక్రియలో పరీక్ష పత్రాలు లీక్ అవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ జనార్దన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని రామకష్ణ డిమాండ్ చేశారు.

ఘనంగా కంఠమహేశ్వర స్వామి సంబరాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో మంగళవారం కంఠమహేశ్వర స్వామి పండగను పురస్కరించుకొని గౌడ కులస్తులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అంగరంగ వైభవంగా సంబరాలను నిర్వహించారు. గ్రామంలోని రేణుక ఎల్లమ్మ, జమదగ్ని మహాముని, వనమైసమ్మ మహోత్సవ వేడుకలను నిర్వహించి అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పూజారి సమ్మయ్య, అధ్యక్షుడు చింత కొమురెల్లి, కార్యదర్శి సట్ల వెంకన్న, గౌడ సంఘ సభ్యులు, ఇతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సరీ పనులను పరిశీలన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో గ్రామ నర్సరీని మంగళవారం స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి సందర్శించి పరిశీలించారు. మొక్కలు వాడిపోకుండా నీరు పట్టాలని వాచరుకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలతోనే మానవాళికి మనుగడ లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అటవీశాతం తగ్గిపోతుండడంతో హరితహారం కార్యక్రమం ద్వారా లక్షలాది మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. మొక్కలతోనే కాలుష్య నియంత్రణజరుగుతుందన్నారు. ప్రజలందరూ సహకరించి మొక్కలను పెంచాలని సూచించారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్ పాల్గొన్నారు.

మనస్థాపంతో విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-ఖానాపురం



తండ్రి మందలించి పరీక్షలు వస్తున్నాయి చదువుకో అన్నందుకు విద్యార్థిని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దబ్బిరిపేటలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి ఇచ్చిన వివరాల ప్రకారం దబ్బీర్ పేట గ్రామానికి చెందిన రేగా సాంబయ్య కుమార్తె సాధిక (18) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోందని, చదువుకోవాల్సిన సమయంలో రోడ్డుపై తన కూతురు కనిపించడంతో డిగ్రీ అర్హత పరీక్షలు ఉన్నాయని చదువుకోవాలని హెచ్చరించాడు. దీంతో మనస్థాపం చెందిన విద్యార్థిని పురుగుల మందు సేవించిందని గుర్తించిన అమ్మమ్మ రమణమ్మ నర్సంపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్సకోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ తెలిపారు.

ప్రహరీ గోడ తొలగింపు

నవతెలంగాణ-నడికూడ



ప్రభుత్వనిబంధనలను అతిక్రమించి నిర్మించిన ప్రహరీ గోడను అధికారులు కూల్చివేశారు. మండలంలోని చర్లపల్లి గ్రా మానికి చెందిన నందిపాటి మాణిక్యమ్మ గోడను నిర్మించారు. ఈ విషయాన్ని సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి ఎంపీడీ వో రాజేంద్ర ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం అక్రమామంగా రోడ్ కు నిర్మించిన గోడను చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి సమక్షంలో ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఎంపీఓ అఫ్జల్ పర్యవేక్షణలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు నందిపాటి సాంబమూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రమౌళి, రవి, యాదగిరి, పున్నంచారి, కుమార్, సతీష్, సమ్మయ్య, పవన్, శనిగారం శ్రీను, బొల్లారం బిక్షపతి.ఎన్ రాజు, ఎన్.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో ముందుండాలి : ఐటీడీఏ పీవో



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మూడుచెక్కలపల్లి గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమఉన్నత పాఠశాలను ఐటిడిఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి అంకిత్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేసి విద్యార్థులు చదువులో ముందుండాలని తెలిపారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి అందుబాటులో ఉన్న మొత్తం కంప్యూటర్లపై, బేసిక్‌టీచింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల,విద్యార్థులహాజరు రిజిస్ట పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలలో రాసిన స్లిప్‌టెస్టులు ప్రీ ఫైనల్ పరీక్షల్లో సాధించిన మార్కులను ఆధారంగా సి, డి గ్రేడుల విద్యార్థులు మెరుగుపరచడానికి ఏ చర్యలు తీసుకుంటున్నారని ఆరా తీశారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి నిపుణులైన ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఇంచార్జ్ హెచ్‌ఎంకు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష విధానం పై అవగాహన కల్పించడం మార్కులు ఎలా సాధించాలి వ్రాతనైపునలను నేర్పి సిద్ధం చేయాలని కోరారు. వంట గదిలో వండిన ఆహారాన్ని పరిశీలించి మెనూ అమలుపై వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆహారం అందించే ముందు ఫుడ్ కమిటీ సభ్యులు ఆహారాన్ని తనిఖీ చేయాలని వార్డెన్‌ను ఆదేశించారు. ప్రతిరోజు రిజిస్టర్లో సమయం రిమార్కులను తప్పకుండా నమో దు చేయాలని సూచించారు. స్టోర్ రూమ్‌లోని ఆహా ర పదార్థాలను పరిశీలించి బియ్యం నాణ్యత, కూరగాయలు, కిరాణా స్టాక్‌పై విచారించారు. ఆర్వో వాటర్ ప్లాంట్ పనితీరును పరిశీలించి పనితీరును, త్రాగునీరును పరిశీలించారు పాఠశాలకు మిషన్ భగీరథ నీటి కనెక్షన్ గురించి తెలుసుకున్నారు.

మందుల లభ్యత గురించి ఆరోగ్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మైదానాన్ని పరిశీలించి ఖాళీస్థలంలో కిచెన్‌గార్డెన్ నిర్వహించాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థులతో భోజనం చేసినేను వివరాల గురించి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి ప్రతి విద్యార్థి ఒత్తిడి, ఉద్రిక్తతను దూరం చేసేందుకు రోజు 20 నిమిషాలు ధ్యానం, యోగ చేస్తూ చదువుతోపాటు శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఆహారం, త్రాగునీరు, వసతి మొదలైన వాటిపై ఇతర ఫిర్యాదు సమస్యలపై విచారించి పదవ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షఉలు పంపిణీ చేసి పాఠశాల విద్యార్థులు అందరికీ అందించాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం గోపాల్, వార్డెన్ వీరమ్మ, బయాలజీ ఉపాధ్యాయుడు బాలు, హరిచంద్ర, వెంకన్న, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై దాడిని ఖండించిన కేవీపీఎస్



నవతెలంగాణ-హనుమకొండ

దళిత వర్గానికి చెందిన పద్నాలుగు ఏండ్ల బాలుడిని తరాజు ముట్టుకున్నాడనే నెపంతో కులంపేరుతో దూషిస్తూ దారుణంగా కొట్టాడాన్ని ఖండిస్తూ మంగళవారం హన్మకొండ జిల్లా కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిలా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ శయంపేట మండలం పెద్దకొడపాకలో మంద కళ్యాణ్ అనే బాలుడు ఈ నేల 6న కూల్‌డ్రింగ్స్ కొనుకోడానికి స్థానికంగా ఉండే దుకాణం కు వెళ్లగా తరాజు చేతికి తాకింది అనే నెపంతో దాడి చేయడం తో తీవ్రంగా గాయపడిన బాలుడి ని ఎంజీఎం తరలించారు. ఈ ఘటన పై స్థానిక పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసిన పట్టించుకొకపోవడం, ఎఫ్ఐఆర్ చేయకపోవడం సరికన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై రోజు రోజుకి దాడులు, అరాచకాలు పెరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బాలుడి పై దాడి చేసిన వారిపై ఎస్సై, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి బాధిత బాలుడి ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, కంచర్ల కుమారస్వామి, రమేష్, రాజు, సుకర్ణ, సంపత్, హేమలత,మమత,మురళి, సురేందర్, రజినీ, రమ పాల్గొన్నారు.

నేటి నుండి ఒంటిపూట బడులు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి ఏప్రిల్ 24 వరకు ఒంటి పూట తరగతులు కొనసాగుతాయని మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 12.30గంటల వరకు తరగతులు నిర్వహించాలని, ఆ తర్వాత విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు మండలం లోని ప్రభుత్వప్రవేట్ పాఠశాలలు ఆదేశాలను అమలు చేయాలని కోరారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-పర్వతగిరి

నేటి (15) నుండి 29 వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాటు పూర్తి చేసినట్టు టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ సమ్మయ్య,మోడల్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ వివి గణేష్ లు తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రెండు పరీక్షా కేంద్రాలైన మోడల్ కళాశాల లో ఇంటర్ ప్రథమ సంవత్సరం లో బాలురు 2,బాలికలు 161 మొత్తం 163 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరం లో బాలురు 3,బాలికలు168 మంది మొత్తం 171 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.అలాగే టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం లో బాలురు 66, బాలకలు131 మొత్తం 197 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో బాలురు 70,బాలికలు120 మొత్తం 190 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలకు ఉదయం 9 గంటలు దాటి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించడం జరగదని, నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్యలో ఓఎంఆర్ పత్రాన్ని విద్యార్థులు పూర్తి చేయాలనీ తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 8.45 గంటల వరకు పరీక్షకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఖచ్చితంగా ప్రశ్నపత్రాన్ని 9 గంటలకు ఇస్తారని, ఆ తర్వాత ఒక్కనిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి బోర్డు నిబంధనల మేరకు అనుమతించేది లేదని తెలిపారు.

నెక్కొండ రూరల్ : మండలంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాళ్లు ఉదయశ్రీ, కరుణశ్రీలు తెలిపారు. ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరం కు 193, ఒకేషనల్ 90 మొత్తంగా 283 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యేందుకు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ ఉదయశ్రీ సిఎస్‌వివో సదానందం తెలిపారు. అలాగే ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఇంటర్‌మిడియేట్ 257 మంది విద్యార్థులు పరీక్షకు హజరుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. డిపార్టుమెంటల్ అధికారిగా శ్రీనివాస్‌ను కే టాయించారన్నారు.

బీమాతోనే కుటుంబానికి రక్షణ

నవతెలంగాణ-శాయంపేట

భారతీయ జీవిత బీమా సంస్థ అందిస్తున్న పాలసీలను ప్రజలు కొనుగోలు చేసి కుటుంబానికి రక్షణ కల్పించుకోవాలని పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కె. ఎస్. ఇలంగోవన్‌అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామ శివారులోని సజన నర్సరీలో డైరెక్ట్‌ఏజెంట్ల సమావేశం ఏబీఎం అరుణ్ మిత్ర అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. జీవన ఆజాద్, ధనవర్షా లాంటి కొత్త పాలసీలు గ్యారెంటీ అడిషన్తో రూపొందించారని, భవిష్యత్తులో బోనస్ రేట్లు తగ్గినా కూడా ఈ పాలసీలలో పాలసీదారులకు గ్యారెంటీ మెచ్యూరిటీ లభిస్తుందన్నారు. ఫిక్స్ డిపాజిట్స్ సింగల్ ప్రీమియం ప్లాన్లు కూడా అందుబాటులో ఉన్నాయని, బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ రేటు చెల్లిస్తున్నామన్నారు. ప్రజలందరూ ఎల్ఐసి వైపే మొగ్గు చూపుతున్నారని, ప్రజలను చైతన్యపరిచి ఎల్ఐసి పాలసీలు కొనుగోలు చేసేలా చూసి వారికి భీమారక్షణ కల్పించాలని సూచించారు. అనంతరం అత్యధిక మార్కెటింగ్ చేసిన ఏజెంట్లను శాలువాలు, గిఫ్ట్ లతో సత్కరించారు. ఈ సమావేశంలో హెచ్జిఏలు శ్రీహరి, రాజేశ్వరరావు, అసిస్టెంట్ అభిషేక్, సీనియర్ ఏజెంట్లు కోమటి వీరస్వామి, దేశిని రాజేశం గౌడ్, ఆకుల రవీందర్, బూర బాబు, ఏ. శ్రీనివాస్, చంద్రమౌళి, కుమారస్వామి, లింగారావు, మహేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌ను ఢీ కొట్టిన టిప్పర్ - విద్యార్థికి గాయాలు

నవతెలంగాణ-సంగెం



లారీ డ్రైవర్ మద్యం సేవించి అతీవేగంగా నడుపుతూ సైకిల్‌ను ఢీకొట్టిన ఘటనలో విద్యార్థికి గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో జరిగింది. కుంటపల్లికి చెందిన జక్క జశ్వంత్ సంగెం మండల కేంద్రంలోని విద్యాభారతి పాఠశాలలో 8వతరగతి చదువుతున్నాడు. మధ్యాహ్న భోజన సమయంలో సైకిల్‌పై జక్క జశ్వంత్ భోజనానికి వెళుతున్న క్రమంలో లారీ అదుపు తప్పి సైకిల్‌ను ఢీ కొట్టడంతో విద్యార్థి ఎగిరి కాల్వలో పడిపోవడంతో తలకు గాయాలయ్యాయి. విద్యుత్ స్తంభం విరిపోయింది. లారీ డ్రైవర్ మద్యం మత్తులో తులి పడుతున్నా రని స్థానికులు తెలిపారు.సంగెం ఎస్ఐ భరత్ సంఘటన స్థలానికి చేరుకొని ప్ర మాదం జరిగిన సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి లారీని పోలీస్ స్టేషన్ కు తర లించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి ప్రావిణ్య రెడ్డిని మంగళ వారం జీడబ్ల్యుఎంసీ 16వ డివిజన్ కార్పొరేటర్ మనీషా శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

సినిమా నటుడిని సన్మానించిన స్నేహితులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఇటీవల విడుదలై మంచి పేరు ప్రఖ్యాతులు గడించిన సినిమా బలగం నటుడు కేతిరి సుధాకర్ రెడ్డిని తమ స్నేహితులు మండల కేంద్రంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల్లో ప్రతిఒక్కరి జీవితాన్ని ప్రతిబింబించేలా దర్శకుడు వేణు సినిమాను చిత్రీకరించాలని కొనియాడారు. అదేవిధంగా తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ సినిమాను చూసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ని డబ్బులు సంపాదించిన, ఎంత కీర్తి గడించిన తల్లిదండ్రులను మరవకూడదని,కాన్సెప్ట్ తో ఈ సినిమా తీశారని తెలిపారు. తమ తోటి కళాకారులను కలుసుకునేందుకు వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో సుక్కినే సుధాకర్ రావు, కుడి తాడి చిరంజీవి, సోలంకి రాజేశ్వరరావు, గోడి శాల అశోక్ కుమార్, కామెర లక్ష్మణ్ ,హింగే నర్సింగరావులు ఉన్నారు.



క్షయ వ్యాధి నిర్మూళనలో ప్రజలు భాగస్వాములు కావాలి

జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు



నవతెలంగాణ-హసన్‌పర్తి

క్షయ వ్యాధి నిర్మూళనలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ హిమబిందు అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ ఆరోగ్య కేంద్రం పరిధిలో టీబీ ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య మేళాలో టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు హాజరై మాట్లాడుతూ టీబీమీద ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షయవ్యాధిని నిర్మూలించడంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా రెండువారాలకు మించి దగ్గు, సాయంత్రం పూటజ్వరం రావడం, బరువు తగ్గిపోవడం, ఆకలి తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వారు వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు.

వ్యాధి నిర్ధారణ అయినట్లయితే టీబి మందులు ఆశా వర్కర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. టీబీ వ్యాధికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటు టీబి మందులు వాడుతున్న వారికి పోషకాహార సహాయం కింద నెలకు రూ.500ల చొప్పున ఆరు నెలల కాలానికి ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు.

అలాగే టీబీ పేషెంట్లకు నిక్షయమిత్ర పథకం ద్వారా న్యూట్రిషన్ కిట్లను కూడా అందజేస్తున్నామన్నారు.ప్రతి టీబీ పేషెంట్ ఇటువంటి అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని టీబీ వ్యాధి నిర్మూలనకు సహకరించాలన్నారు. ఇందుకు ప్రజలంతా తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. అనంతరం హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ పరిధిలోని టీబి పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను డాక్టర్ హిమబిందు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ పరిధి టీబీ సూపర్ వైజర్ సతీష్‌కుమార్, ఏఎన్ఎంలు సులోచన, విజయ నిర్మల, ఆశాలు పుష్ప, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : క్షయను 2025 నాటికి నిర్మూలన దిశగా అందరు కషి చేయాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు పిలుపునిచ్చారు. గూడూరు గ్రామంలో నిక్షయ్ దివాస్ ఆరోగ్య మేళ ఆధ్వర్యంలో అవును మనం టీబీని అంతం చేయగలం అనే నినాదంతో నిక్షయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు పాల్గొని మాట్లాడుతూ క్షయను 2025 కల్లా నిర్మూలన దిశగా అందరూ కషి చేయాలని కోరారు. సర్పంచ్ అంకతి సాంబయ్య మాట్లాడుతూ టిబి పరీక్షలు ,మందులు ఉచితంగా ఇస్తున్నందుకు చాలా అభినందనలు తెలుపుకుంటూ ప్రభుత్వం మరియు ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అందరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్షణ ప్రియ మాట్లాడుతూ సబ్ సెంటర్లో ప్రతి వెయ్యి మంది జనాభా ముగ్గురు టిబి పేషంట్లని గుర్తించాలని సూచించారు. టీబి ని గుర్తించాల్సిందిగా లక్షణాలు రెండు వారాల నుంచి ఎడతెరిపిలేని దగ్గు, తగ్గినప్పుడు తేమలలో రక్తం పడటం, బరువు తగ్గటం, చాతిలో నొప్పి, ఆకలి మందగించటం బలహీనంగా లేదా అలసట అనిపించడం. ఈ లక్షణాలను ఉన్నవారిని వెంటనే స్థానిక హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్వప్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ విప్లవ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్లు కాపర్తి చంద్రమౌళి ముంద్రాతి ప్రశాంత్, ఎన్జీవోస్ రామకష్టారెడ్డి , జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్ పిల్లలు ,ఏఎన్ఎంలు జ్యోతి, లావణ్య ,ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు మరియు అగ్రి కల్చర్ ట్రైనింగ్ పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి : ప్రవీణ్

నవతెలంగాణ-మరిపెడ

ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలి అని ప్రవీణ్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 15న మొదటి, 16న రెండోవ సంత్సరం పరీక్షలు మొదలవుతున్నాయి. పరీక్షలు అయ్యే దాకా సెల్ ఫోన్లకు దూరంగా ఉండి పరీక్షలు జాగ్రతగా రాయాలని, తల్లితండ్రులు తమ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి అని ప్రవీణ్ నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే టీఎస్ ఎంసెట్, ఇంజనీరింగ్‌లో కూడా ప్రతిభ కనబర్చలి, ఎన్ఐటి, ఐఐటిలో కూడా తమ సత్తా చాటాలి అని ప్రవీణ్ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు విజయ్, సచిన్, తరుణ్, శశి,శివ,వసంత్ పాల్గొన్నారు.







మల్కాపూర్‌లో ఏరో మోడలింగ్ ప్రదర్శన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు విమానం గాలిలో ఏవిధంగా నడుస్తుందో రాష్ట్ర ఎయిర్ స్క్వాడ్ ఆధ్వర్యంలో ఎన్సీసీ సౌజన్యంతో మాడలింగ్ ఇన్స్ట్రక్టర్ శ్యాం సుందర్ అవగాహన కల్పించారు. విమానం ఎలా ఎగిరే విధానాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో వేణు మాధవ్, రోహిత్, రామ క్రిష్ణ, మేఘన, శ్రావణి, రాజ క్రిష్ణ, భావన, హెచ్ ఎం. కరణాకర్ రెడ్డి, కుమార స్వామి, చంద్ర మోహన్, సంజీవ రావు, కిషన్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, రజనీ దేవి, రుద్రమ దేవి, విజయ, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమౌతోందని, కాంగ్రెస్ ఎల్లప్పుడు ప్రజల సంక్షేమం కోసమే ఆలోచిస్తుందని ఆ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మస్సాన్‌పల్లి లింగజి, నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఉదుత రవి యాదవ్‌లు అన్నారు. స్థానిక 23వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం హాత్ సే హాత్ కార్యక్రమాన్ని నిర్వహించి వార్డులో గడపగడపకు వెళ్ళారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పాల్పడినప్పుడే ప్రజలు ఆదరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ పట్టణాధ్యక్షులు మోటె శ్రీనివాస్, యూత్ పట్టణాధ్యక్షులు మాజిద్, నాయకులు రంగు రవి, మహేశ్వరం శ్రీనివాస్, జాఫర్ షరీఫ్, మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి ప్రధానం : సింధూర రవినాయక్

నవతెలంగాణ-మరిపెడ

మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని, పట్టణ ప్రగతితో ప్రజలకు అన్ని వసతులు అందుబాటులోకి వస్తాయని మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర రవినాయక్ అన్నారు. మంగళవారం ఆమె మరిపెడ మున్సిపాలిటీలోని మొదటి వార్డులో సిసి డ్రయినేజీ నిర్మాణానికి కోసం కొలతలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావుల సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దశలవారీగా వార్డుల్లో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రధాన సమస్యలను గుర్తించి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎల్. వెంకన్న, రవి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-పాలకుర్తి

నేటి నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు 9 దాటితే విద్యార్థిని, విద్యార్థులను అనుమతించమని ఇంటర్ పరీక్ష కేంద్రం సిఎస్ అనుముల లక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు సిద్ధం చేశామని అన్నారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 298 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 300 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల్లో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, పోతన కళాశాల విశ్వాస్ కళాశాల, గూడూరు ట్రైబల్ వెల్ఫేర్, కస్తూరిబా గురుకుల పాఠశాల లో చదివే ఇంటర్ విద్యార్థిని, విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షలకు నిమిషం ఆలస్యమైన విద్యార్థిని, విద్యార్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు. సమయపాలన పాటించి విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మండల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దీకొండ వెంకటేశ్వరరావు రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై గాయాలు కాగా తన నివాసంలో మంగళవారం జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, మండలాధ్యక్షుడు రామోజీ, యూత్ అధ్యక్షులు సతీష్ పూలకొండ సర్పంచ్ రాములనాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామ సర్పంచ్ బొట్టు మానస భర్త నరేందర్ ఆకస్మిక మరణం పట్ల ఎమ్మెల్యే రాజయ్య, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, నియోజక వర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డితో కలిసి నరేందర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని తండ్రి చేరాలు కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలోవర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, ఏఎంసి డైరెక్టర్లు శ్యాం సుందర్, రంగు హరీష్, దేవయ్య, రవి, వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రానికి చెందిన ఇస్మాయిల్ మృతి చెందడంతో వారి కుటుంబానికి పులి రామచంద్రు 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు.మంగళవారం మృతి చెందిన కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి గ్రామానికి తీరనిలోటన్నారు. మృతి చెందన కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భిక్షనాయక్, నాయకులు గడ్డం వెంకన్న, గుండెబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కార్మికుడు కొంగరి బాబు కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం బికనూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉరివేసుకొని మృతి చెందాడు. కార్మికునికి జీతాలు రాక మనస్థాపంతో మృతి చెందాడు. కేసమంద్రం గ్రామ పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు జాటోత్ మంగీలాల్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతం వచ్చేలాగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని, కార్మికులకు పీఎఫ్,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని,మరణించిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది సుంచు కొమరయ్య, కృష్ణమూర్తి, సాయిలు, పద్మ, భాస్కర్, శ్రవణ్, కవిత తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్ - బైయిల్ పై విడుదల

నవతెలంగాణ-గోవిందరావుపేట

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మంగళవారం ఉదయం పలువురు బిజెపి నాయకులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి అనంతరం బైయిల్ పై విడుదల చేసినట్లు పసర పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కాంతారావు తెలిపారు. కాంతారావు కథనం ప్రకారం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బద్దం జనార్దన్ రెడ్డి, రమేష్ ఏనుగు రవీందర్ రెడ్డి, భైరి మహిపాల్ రెడ్డి, రుద్రారం సురేష్, మద్దినేని తేజ, రాజు, పసిలేటి కిరణ్‌లను అరెస్టు చేసి కేసు నమోదు చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేయడం జరిగిందని తెలిపారు. బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొనసాగుతున్నందున మండల కేంద్రంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని కాంతారావు తెలిపారు.

మోడీ ఇక నీ ఆటలు సాగవు : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు ఖాయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా పార్టీ ఇన్చార్జి కోటిరెడ్డి సమక్షంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయిలో నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆ పార్టీ శ్రేణులు కష్టించి పని చేయనున్నట్లు తెలిపారు. రాబో



యే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి కానుంది అన్నారు.తెలంగాణలో ఇప్పటి వర కు జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశంలోని ఆయా రాష్ట్రాల్లో బీఆర్ఎస్ విజయఢంకా మోగించనుందన్నారు. ఆదిగా దిశగా బిఆర్ఎస్ శ్రేణులు సమైక్యంగా పనిచేస్తారని అన్నారు. ఈడీలు బోడేలు ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ నేతలను ఏం చేయవన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి దమ్ముంటే అంబానీ, ఆదానీలా ఆస్తులపై దాడులు నిర్వహించాలన్నారు. పీఎం మోడీ ఇక నీ ఆటలు చాలు అని అన్నారు. త్వరలో ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు అన్నారు. త్వరలో ఢిల్లీ కోటపై బీఆర్ఎస్ జెండా ఎగరనుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నియోజకవర్గం, క్లస్టర్లు, గ్రామాల వారీగా వారిగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ అభివద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకపోవడంలో పార్టీ శ్రేణులు సక్సెస్ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ జిల్లా లైబ్రరీ అధ్యక్షులు ఎడవెల్లి కష్టారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఎర్రి రమణారెడ్డి, ఆయా నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో నిరుపేదలకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని సిపిఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఇల్లు లేని పేదవారితో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ కాటాపూర్ గతంలో ప్రభుత్వము ఇండ్ల స్థలాల కోసం ఆరున్నర ఎకరాలు కొనుగోలు చేసిందని ఇట్టి భూమిలో సుమారు రెండు ఎకరాలలో డబుల్ బెడ్ రూములు నిర్మించిందని, ఇంకా నాలుగు ఎకరాలు ఖాళీగా ఉన్నదని దీనిని కొంతమంది ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. గ్రామంలో అనేక మంది పేదలకు ఇండ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆ ప్రభుత్వ భూమిని అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని తెలిపారు. గతంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకతవకలు జరిగాయని, ఇప్పుడు ఇళ్ల స్థలాల్లో అలా జరగకుండా వెంటనే గ్రామ సభ నిర్వహించి అర్హులైన పేదలను గుర్తించి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రభుత్వ స్థలంలో పేదల సమీకరించి గుడిసెలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమాని సిపిఎం మండల కన్వీనర్ దుగ్గి చిరంజీవి, దాసరి కృష్ణ, కాటా నరసింహారావు, గట్టు మల్లయ్య, సారయ్య, నాయకులు మైహిపతి గోపాల్, సమ్మయ్య, పోలేబోయిన రమేష్, సారయ్య నరేష్, శేఖర్ పాల్గొన్నారు.



ముత్తిరెడ్డి నీళ్ల దాహానికి యువ రైతు బలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నీళ్ళ దాహం వల్లనే అడవికేశవాపూర్ గ్రామానికి చెందిన గూడ రాజు అనే యువ రైతు రిజర్వాయర్‌లో విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. జనగామ ప్రాంత రైతులు బాగు పడాలనే సదుద్దేశంతో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే బొమ్మకూరు రిజర్వాయర్‌తో పాటు పలురిజర్వాయర్‌లు నిర్మాణమయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే తన భూమికి మాత్రమే సాగు నీరందేలా కాలువలకు గండి కొట్టి బొమ్మకూరు రిజర్వాయర్‌లోని నీటిని అక్రమంగా మళ్ళించుకున్నాడని విమర్శించారు. ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి మృతుని కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. కాగా మృతుని కుటుంబ సభ్యులకు తన అనుచరులు గ్రామ సర్పంచ్ జయరాం, భస్సీ, పార్టీ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, నియోజకవర్గ అధ్యక్షులు యాట క్రాంతి, నిఖిల్ గౌడ్, శివయ్య గౌడ్‌ల ద్వారా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు.

పరీక్షల ప్యాడ్‌ల వితరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో పరీక్షల ప్యాడ్‌లను విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో జరుగుతున్న స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా అందజేయగా క్లబ్ పిఆర్‌సి ఎనుగు నర్సిరెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు కాముని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు శ్రీరాం శ్రీనివాస్, దాసరి సుమన్, హెచ్.ఎం.సరిత, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

నవతెలంగాణ-పెద్దవంగర

నేటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో బుధవారం నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒంటిపూట బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగనున్నాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజనం పెట్టి, ఇంటికి పంపనున్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాలు













నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ఇందిరానగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఇందులో భాగంగా డిఇఓగా వావిలాల సాయి, ఎంఇఓగా టి శ్రావణి, ప్రధానోపాధ్యాయునిగా వంకాయల అరవింద్, ఆర్‌జెడిగా తిప్పనపల్లి నవ్యాంజలి, ఉపాధ్యాయులుగా వై స్నేహ, ఎస్ స్వాతిక్, టి.రమ్య, తేజ, ఆర్.జ్యోతి,టి.రోహిత్,పి.ప్రవీణ్, చరణ్, స్పందన, విష్ణు, కౌశిక్, చరణ్, స్వాతిక్, చారి విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో జడ్‌పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం యాప సాంబయ్య, భూక్య బాబురావులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇంద్రనగర్ పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర రావు, పాపారావు, రవీందర్, రజిత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

పెద్దవంగర : కొరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా ఊట్ల స్పందన, ఉపాధ్యాయులుగా తేజస్విని, సమత, ఉషా, మౌనిక, విద్యా భారతి, మణిదీప్, రాజేష్ వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి తీయడానికి దోహదపడతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, స్వర్ణలత, ప్రవీణ్ కుమార్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని పసర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభ పాటవాలను గురించి మండల విద్యాధికారి గొంది దివాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఉన్నత విద్య అధికారులుగా పాత్ర పోషించిన విద్యార్థులు నిజ జీవితంలో కూడా మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల పాత్రలో విద్యార్థులు నటించిన తీరు అద్భుతమని అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా విద్యాధికారిగా కొమరం నవదీప్, ప్రధానోపాధ్యాయులుగా గడ్డం హర్షిత, కందాల శ్రీకాంత్, ఎంఈఓగా పుసులూరి కావ్య శ్రీ, ఇంకా మన్విత, గంగోత్రి, కన్నా, అన్వర్ సహశ్రీక, అస్మిత, వాసవి, నవ్య శ్రీ, అక్షర, సింధుజ, అభినవ్, రశ్మిత, మనోహర్, మేఘన, రూపేష్, గ్రీష్మ సునీత, సన్నీ, జడ్జీలుగా కిషోర్, పద్మలు వ్యవహరించారు.

ఎంపీపీఎస్ ఇటికాలపల్లిలో....

బచ్చన్నపేట: మండలంలోని ఇటిక్యాలపల్లి ఎంపీపీఎస్‌లో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎంసి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని, ప్రభుత్వ పాఠశాలలు పేదల పాలిట వరంగా మారాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులుగా డి.స్పందన, ఎంఈఓగా డి.దర్శన్ కుమార్, విద్యార్థి ఉపాధ్యాయులుగా కె.గీతాంజలి,కె స్పందన, ఎండి హంస్రత్, జి.రిచిత, ఎం.వైష్ణవి, ఆర్.భానుప్రసాద్,బి. చరణ్, కె.శ్రీ చరణ్, ఎండి షాహిద్, డి.అరవింద్, ఏ.మాధవన్ మొదలగు వారు తరగతులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు, ఎన్.ఎల్లారెడ్డి, ఆర్.మహేష్, డిఎల్ రమ కుమారి, జె.రాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్

పాలకుర్తి : విద్యార్థిని,విద్యార్థులు లక్ష సాధన కోసం ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము నాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని విసునూరు ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుగొండ సోమన్న అధ్యక్షతన జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు సహకారంతో జరిగిన వార్షికోత్సవ, స్వయం పరిపాలన దినోత్సవానికి మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్‌తో కలిసి రాము నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి గంట రవీందర్, ఎర్రబెల్లి రాఘవరావు, దొంతినేని వెంకటేశ్వరరావు, రాపాక ప్రేమ్ రెడ్డి, డాక్టర్ చుక్కా రామయ్య, పెనుగొండ కిష్టయ్య మాటూరి యాకయ్యలు చేస్తున్న కృషిని వారు కొనియాడారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యను బోధించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థిని,విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నోడల్ అధికారి యాకయ్య, సర్పంచ్ యాకయ్య, పాఠశాల చైర్మన్ పోలాస సోమయ్య, విసునూరు, చెన్నూరు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పోతుగంటి నరసయ్య, బేజారి సంపత్, బేజారి సురేష్, నలిని సోమేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు కే. మాధురి, డి. కవిత, పి. హేమలత, రాజేందర్ ప్రసాద్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి ఉన్నత పాఠశాలలో...

పాలకుర్తి ఉన్నత పాఠశాలలో ఆపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి మాట్లాడుతూ బాధ్యతాయుతమైన సమాజ రూపకల్పనలో ఉపాధ్యాయులు కీలకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, బలుగుల ఉప్పలయ్య, గుగులోతు బలరాం నాయక్, అన్నావజుల నరసింహమూర్తి, మాలతి, అశోక్ కుమార్, దీప, నాగయ్య, సంజీవ పాల్గొన్నారు.

బమ్మెర ప్రాథమిక పాఠశాలలో...

బొమ్మెర ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విషాలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వయం పరిపాలన దినోత్సవ స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మారపెల్లి యాకయ్య, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు దేవగిరి సూర్య ప్రకాష్, శౌరీలు, వేదవతి, స్వప్న పాల్గొన్నారు.

పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు : జెడ్పీ చైర్మన్ కుసుమ



నవతెలంగాణ-తాడ్వాయి

పేదల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి పథకం అని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. తాడ్వాయి మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 16 మందికి రూ.16 లక్షల 1856 రూపాయల విలువైన కల్యాణలక్ష్మి పథకం చెక్కులను జడ్పీ చైర్మన్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ తెలంగాణలో ఆడబిడ్డలను కన్న తల్లిదండ్రులకు వారి పెళ్లి బాధ్యత భారం కాకూడదని, ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడి నాగజ్యోతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల పితామహుడు అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ఎంపీపీ గొంది వాణిశ్రీ, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మండల కోఆప్షన్ సభ్యులు దిలావర్ ఖాన్, ఆత్మ చైర్మన్ రమణయ్య, డైరెక్టర్ పులుసం పురుషోత్తం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు గడం అరుణ, ఎంపీటీసీ కుక్కల శ్రీను, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, ముంద్రాతి రాజశ్రీ, జాగృతి మహిళా అధ్యక్షురాలు పుద్రి స్వరూప, సర్పంచ్లు గుర్రం రమ సమ్మి రెడ్డి, జాజ చంద్రం, పుల్లూరి గౌరమ్మ, నాయకులు ఇంద్రారెడ్డి, చల్ల రజనీకర్ రెడ్డి, నాగమ్మ సోషల్ మీడియా ఇన్చార్జ్ కోట సురేష్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశం

బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి, భారత రాష్ట్ర సమితి బలోపేతం చేయాలని ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హరిత హోటల్లో భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళన అత్యవసర సమావేశం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీని, నాయకులను, ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను మహిళలను, యువకులను అందర్నీ కలుపుకొని నాలుగు గ్రామాలను ఒక యూనిట్ గా తీసుకొని సమావేశం నిర్వహించి రాబోయే ఎన్నికలు సమాయత్తం కావాలని తెలిపారు. ముందుగా ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ కు, మహిళా రిజర్వేషన్ గురించి ఢిల్లీకి వెళ్లి జాగృతి అధ్యక్షురాలు కవితతో కలిసి మహిళా రిజర్వేషన్ గురించి ఢిల్లీకి వెళ్లిన జాగతి జిల్లా అధ్యక్షురాలు పుద్రి స్వరూపకు బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు నాయకులు, ప్రజాప్రతినిధులు, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ ఎంపీపీ వాణిశ్రీ, ఆత్మ చైర్మన్ రమణయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతితులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతాలు

నవతెలంగాణ-గార్ల

అంగనవాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణిలకు అందిస్తున్న పోషకాహార విలువలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భూక్య భారతీ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడియస్ ఆధ్వర్యంలో మహిళ శిశు మహోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ధనియా కుల రాజకుమారి, సూపర్ వైజర్ సంపూర్ణ, అంగనవాడీ టిచర్ లు కె.వసంత,డి.లక్ష్మీ,భాగ్యలక్ష్మి విజయ,జి.సునీత,పంచాయతీ కార్యదర్శి జె.సరస్వతి, చైల్డ్ లైన్ అధికారి రమేష్ తదితరులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-కొత్తగూడ

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కన బర్చాలంటే స్వయం ప్రణాళిక పాఠ్యాంశ పునశ్చరణతో పాటు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం తేలికని ఐటీడీఏ పిఓ అంకిత్ అన్నారు. మంగళవారం మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సెమిఫైనల్ ఎగ్జామ్స్‌లో గ్రేడింగ్ ఎలా వచ్చిందని, వార్షిక పరీక్షలకు ఏవిదంగా సన్నద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలంటే స్వీయ ప్రణాళికతోపాటు పాఠ్యాంశ పునశ్చరణ కీలకమని సూచించారు.

ప్రతీ విద్యార్థి టెన్ బై టెన్ జీపీఏ సాధించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి టెన్ బై టెన్ జిపిఏ సాధించి జిల్లాలో ఫస్ట్‌ర్యాంక్ సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జీవన్ అన్నారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్ రెడ్డి, శ్రీనివాసు సతీష్, రవి శేఖర్, దారం శ్రీనివాస్, ఫాతిమా నాగరాణి, నాగమణి, దివ్యభారతి, నరేష్, సిఆర్పీ వీరాస్వామి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి వెలుగు క్యాంపు తనిఖీ

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణం 16 వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపును మంగళవారం మున్సిపల్ కమిషనర్ రజితతో కలిసి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుందని ఇంకా పట్టణ పరిధిలో కంటి వెలుగు పరీక్షలకు హాజరుకాని వారిని గుర్తించి వారికి సమాచారం అందించి పరీక్షలను సద్వినియోగం చేసుకునేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని, క్యాంపులో పాల్గొన్న వారితో మాట్లాడుతూ అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ : కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో 19, 33, 34 వార్డులకు సంబంధించిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ కంటి వెలుగు పథకం 2వ దశ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ప్రజలు ఈ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం క్షయవ్యాధిబారిన పడి ప్రభుత్వం సూచించిన మందులను రెగ్యులర్‌గా వాడి పూర్తిగా నివారించుకున్న రత్నావత్ విజయ్ కుమార్‌ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ బోనగిరి గోపి రత్నం గంగాధర్, 34వ వార్డు కౌన్సిలర్ గుండా స్వప్న రాజశేఖర్, డా.జగన్మోహన్ రావు, చిదిరాల శరత్, గోపాల్ జవార్, ఎడ్ల శ్రీను, మెప్మా విజయ, డా.అబ్దుల్ రౌఫ్, రామకృష్ణ, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, జగన్, మందుల రఘు, మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శిరీష మంగీలాల్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పగిడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ధారాసింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కిరాయి చెల్లించలేని ప్రభుత్వం

నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఇంటి యజమాని 33 నెలల నుంచి ఇంటికి రాయి ఇవ్వకపోవడంతో సుమారు ఇప్పటికి ఐదు సార్లు దంతాలపల్లి ప్రభుత్వ ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేయడం జరిగిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి విలేకరులతో మాట్లాడారు. కనీసం ప్రభుత్వ కార్యాలయాలకు కూడా కిరాయిలు ఇవ్వలేని చేతగాని సిగ్గులేని ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. ఉదయం నుండి స్థానిక ఎంపీడీవో కార్యాలయ అధికారులు కార్యాలయం ముందు కూర్చున్న జిల్లా ఉన్నతా అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం : సీడీపీఓ నీలోఫర్ అజ్మీ

నవతెలంగాణ-గూడూరు

చిరుధాన్యాలతోనే ఆరోగ్యంగా ఉంటారని గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మంగళవారం గూడూరు ఐసిడిఎస్ పరిధిలోని బొద్దుగొండ క్లస్టర్లో పరిధిలోని జగన్ నాయకులగూడెం, బొద్దుగొండ, ఎర్రగుంట తండా, కొల్లాపురం గ్రామాలలోని అంగన్వాడి టీచర్లు బొద్దుగొండ గ్రామంలోని రైతు వేదికలో మానుకోట మహిళా మరియు శిశు మహోత్సవ సందర్భంగా ఏర్పాటు చేశారు. చిరుధాన్యాల ప్రాధాన్యత ప్రదర్శన ఏర్పాటు చేశారు.





అన్నిదానాల్లో అన్న దానం మిన్న

నవతెలంగాణ-వరంగల్

అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని సామాజికవేత్త డాక్టర్ గుజ్జరీ మహేష్ అన్నారు. వరంగల్ కొత్త వాడ లోని లూయిా ఉన్న త అంధుల పాఠశాలలో గుజ్జరి మహేష్ రమ్యశ్రీ ద్వితీయ కుమారుడైన కియన్స్ మొదటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.చాలా మంది నిరు పేదలు అన్నం లేక ఆకలితో అలుమటి స్తున్నారని,ప్రతి ఒక్కరూ పుట్టిన రోజులు ఐన, పండుగలను పురస్కరించుకొని ఈకార్యక్రమానికి నిరూ పేదలకు అన్నదానం చేస్తే బాగుంటుందని అన్నారు. ఇలాంటి వేడుకలు ఇంట్లో జరుపుకోవడం కంటే అంధుల పాఠశాలలో వున్న విద్యార్థుల మధ్య లో జరుపుకోవడం లో చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, కుమారస్వామి, శ్రీ సనవిత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి మొక్కులు సమర్పించుకున్న ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ- నెక్కొండ రూరల్

నెక్కొండ మండలం అప్పల్రావుపేట గ్రామంలో గంగమ్మతల్లి బోనాలు ఘనంగా జరిగాయి. యాదవుల ఆరాధ్యదైవమైన గంగమ్మ తల్లికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మొక్కులు సమర్పించుకున్నారు.గంగమ్మ తల్లి ఆశీస్సులతో పాడిపంటలు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు దామోదర్,సొసైటీ మాజీ వైస్ చైర్మన్ యాసం.బాలకష్ణ, యాదవ సంఘం కులపెద్ద బోళ్ల సాంబయ్య, బీరం చిన్న భిక్షపతి, అధ్యక్షులు బొడ్డు రాజు, ఉపాధ్యక్షులు బీరం వెంకన్న, ప్రధానకార్యదర్శి బోళ్ల రమేష్, యాదవ కులస్తులు బోళ్ల భూపాల్, బీరం రమేష్, లక్ష్మణ్, అశోక్, వడ్డె జంపయ్య, కొయ్యడి సారయ్య, కొయ్యడి శ్రీనివాస్, యాసం శ్రవన్ తదితరులున్నారు.

సామాజిక అభివృద్ధిలో మహిళల పాత్ర చాలా అవసరం

మున్సిపల్ చైర్‌పర్సన్ అనితరామకృష్ణ

నవతెలంగాణ-పరకాల

సామాజిక అభివద్ధిలో మహిళల పాత్ర చాలా అవసరం అని మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక మయూరి గార్డెన్లో స్థానిక మున్సిపల్ కమిషనర్ శేషు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహిళలకు బహుమతులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజ అభివద్ధిలో మహిళల పాత్ర అత్యంత శక్తివంతమైనదని అన్నారు .కుటుంబం అభివృద్ధి చెందుతుంది అంటే అందుకు కారణం మహిళలే అన్నారు. అనంతరం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని పలు సాంస్కృతిక పోటీలను నిర్వహించగా అందులో గెలుపొందిన వారికి, అదేవిధంగా మున్సిపల్ మందిరంలో రుచికరమైన వంటకాలను తయారుచేసుకొని తీసుకొచ్చిన వారిలో ఆరుగురిని ఎంపిక చేసి వారికి బహుమతులతో పాటు ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు .అనంతరం స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకష్ణను ఘనంగా శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమం లో మెక్మా ఏడిఎంసి సతీష్ తోపాటు ఐసిడిఎస్, ఎంపీడీవో, బ్యాంకింగ్ ,మున్సిపల్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు ,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఇటీవల నిర్వహించిన మహిళా క్రీడోత్సవాల్లో పాల్గొన్న మహిళలందరికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జడ్పీఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న 1010 మంది మహిళలకు పార్టీసిపేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితంకాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడోత్స వాల్లో మహిళామణులు పెద్దఎత్తున పాల్గొనడం శుభపరిణామం అన్నారు.అనంతరం 30 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్, జడ్పీటీసీ సరోజనహరికిషన్, మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, స్పోర్ట్స్ ఇంచార్జి మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఏపిఎం శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్లు సంపత్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు,మహిళ సమాఖ్య అధ్యక్షులు, వివోలు, వీఏఓలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్ మండలంలో మోడల్ స్కూల్ విద్యార్థిని మన్యం స్రవంతి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌పి ప్రసన్నలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్ చదువుతున్న మన్యం స్రవంతి, డిసెంబర్లో జరిగిన ఎన్ఎంఎంఎస్ ప్రవేశ పరీక్ష లో ప్రతిభ కనబరచారని తెలిపారు. ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థినికి నాలుగు సంవత్సరాలపాటు సంవత్సరంకి రూ.12వేలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంద న్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఎన్ఎంఎంఎస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, పిడి సతీష్ , ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

ఘనంగా పై డే

నవతెలంగాణ-వేలేరు

జెడ్పిహెచెస్ ఎర్రబెల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏ మాదవి ఆధ్వర్యంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు అనంతుల శ్రీనివాస్, ఎస్ సునిత పై డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా పై (జూ) ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులను పై ఆకారంలో కూర్చోబెట్టి పై విలువ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్ర మంలో సిఆర్పీ మొగిలిచెర్ల శ్రీనివాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు ప్రభుత్వ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-శాయంపేట

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్షిప్ కు శాయంపేట ప్రభుత్వ ఉన్నత బాలికల, బాలుర పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు గత ఏడాది డిసెంబర్ నెలలో ఎన్ఎంఎంఎస్ పరీక్షలు రాయిగా నామని అక్షయ, దాసరి సాయి శ్రీ, బాసాని దీపిక ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సీతామాలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ పాలుర పాఠశాలలో బి. విగ్నేష్, యస్. వంశీ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు తెలిపారు. వీరికి 9వ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు ఏడాదికి పదివేల చొప్పున స్కాలర్షిప్ విద్యార్థుల బ్యాంకుఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఉచిత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక రెండవ వార్డ్ లో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ శేషు ,రెండవ వార్డ్ కౌన్సిలర్ ఒంటేరు సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్పర్సన్ అనితరామకృష్ణ ప్రారంభించారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉపయోగించుకోవాలని అన్నారు. పేదల అభివృద్ధిలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంతో నిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అవార్డు కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ పెంబర్తి సంతోష మల్లేష్ అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి సాయి కష్ణ, ఉప సర్పంచ్ సతీష్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు నీల, రమ, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని రేలకుంట గ్రామంలో సర్పంచ్ రత్నాకర్ రావు, నల్లబెల్లి పిహెచ్సి వైద్య అధికారి ఆచార్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, ఏఎన్ఎం, ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన ఇంపాక్ట్ క్లాసులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వంశి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండువ రోజు ఉచిత వ్యక్తిత్వ వికాస, మానసిక ,ఆర్థిక అభివృద్ధి తరగతులు తెలుగులో ఉచితంగాప్రముఖులైన వ్యక్తిత్వ వికాస శిక్షకులచే మొదటి రోజు క్లాసులు మధ్యాహ్న భోజనంతో పాటు ఉచితంగా స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించబడినవి. ముఖ్య అతిథులుగా జెడి లక్ష్మీనారాయణ నైనా జస్వాల్ మాట్లాడుతూ నిరుద్యోగుల గురించి మాట్లాడతూ వంశీ ఫౌండేషన్ అధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులులలో.పాల్గొన్న యండమూరి వీరేంద్రనాథ్,తన అనుభవాలను విద్యార్థులకు ,నిరోద్యోగులకు తన దైన శైలిలో ప్రశ్నల తో విద్యార్థులను విద్యార్థులు అత్యుత్తమ జాబ్ లు సాధించడంఎలాగో వివరించారు.. మానసిక ఒత్తిడి అధిగమించడం ఎలా అనేవిషయం సభికులకు వివరించే ప్రయత్నం చేశారుఇష్టం గా చేసే పనిని ఇగో లతో సాధించడం ఏమి ఉండదని సాధించాల్సిన విషయాలనే మనస్ఫూర్తిగా సాధించాలని కోరారు.



సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల 17న హనుమకొండ జిల్లా కేంద్రంలోని హయగ్రీవచారి మైదానంలో నిర్వహించనున్న సీపీఎం బహిరంగ సభను కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు టీ.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. 57వ డివిజన్ సమ్మయ్య నగర్‌లో మంగళవారం బహిరంగ సభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. వరంగల్, హనుమకొండ జిల్లాలతోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలు ప్రభుత్వ భూములను గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించాలన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతి థిగా సీపీఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం పాల్గొంటారని ప్రజలు వేలాదిగా తరలిరావాలని టి.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో శేఖర్,సరిత,స్వప్న, మౌనిక, అలీషా,ఆర్సియా, సల్మాస్వాతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరకాల : సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర పోస్టర్ను హనుమకొండ జిల్లా సిపిఎం కమిటీ నాయకులు దొగ్గల తిరుపతి మంగళవారం బస్టాండ్ కూడలిలో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సంక్షేమం ,మతం సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడేందుకు ఈనెల 17 నుండి 29 వరకు జన చైతన్య యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెట్టి ప్రజలపై భారం మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా చేసిందన్నారు. మంచి నూనె, గ్యాస్ ,పెట్రోల్ ,డీజిల్, నిత్యవసర సరుకుల ధరలు మూడు రెట్లు పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను పేదలపై మోపడం చాలా దారుణమని అన్నారు. ఒకే దేశం ఒకే పన్నుతో జీఎస్టీ విధించి ప్రజలపై పన్ను భారం విధించి దోచుకో తింటున్నారని అన్నారు. ఈ నెల 17న హనుమకొండలో జరిగే జన చైతన్య యాత్ర ప్రారంభ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, చింటూ, మహేందర్,శ్రీధర్ , సుధాకర్, సుజిత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి అంబేద్కర్ సెంటర్‌లో ఈనెల 17 నుండి 29 వరకు జరగనున్న జన చైతన్య బస్సు యాత్ర వాల్ పోస్టర్‌లను సీపీఎం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మారాజుల రాములు పాల్గొని మాట్లాడుతూ బీజేపీ అనుసరించిన విధానాలను వ్యతిరేకంగా ఈనెల 17 తారీకు నుండి 29 వరకు మహాజన బస్సు యాత్ర జరుగుతుందన్నారు. మోడీ, అమిత్‌షా నేతతంలో అదాని, అంబానీల కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల కట్టబెడుతున్నారన్నారు. ప్రజలపై అదనపు బారాన్ని మోపుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలను పెంచి పరోక్షంగా నిరుపేదల నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు కేంద్రం కారణమైందన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు రెండు మూడు రెట్లు పెరిగిందన్నారు. 2014 లోని గ్యాస్ ధర రూ.410 ఉండగా ఇప్పుడు గ్యాస్ బండ ధర రూ.1200 రూపాయలు పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, గబ్బెటి సతీష్, భూ పోరాట కమిటీ సభ్యులు కరుణ, ధర్మారెడ్డి, అజిమ, మౌనిక, సమ్మక్క, అనిఫా, వెంకన్న, రాజు, కుమారస్వామి, శివ, రమ, మొగిలి, శ్రీను, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణుల ఉన్నతికి కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మట్టెవాడ



నాయిబ్రహ్మణులు ఆత్మగౌరవంతో జీవించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని నాయి బ్రాహ్మణులు ఎదగడమే ప్రభుత్వ లక్ష్మమనీ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మహేశ్వరి గార్డెన్స్‌లో యెలగంటి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాయిబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం తో పాటు కాకతీయ పరపతి సంఘం మొదటి వార్షికోత్సవ కార్యక్రమం వరంగల్ చౌరస్తాలోని మహేశ్వరి గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి తెలంగాణ ప్రభుత్వం సమిచిత న్యాయం కల్పిస్తూ అభివద్ధికి దోహదపడుతుందని అందులో భాగంగా నాయిని బ్రాహ్మణుల అభివద్ధికి కూడా కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గందే కల్పన నవీన్, నాయిబ్రాహ్మణ అధ్యక్షులు యెలగంటి సతీష్, 61వ డివిజన్ అధ్యక్షులు రాములు,ఎడ్ల మురళిశ్రీ రాముల సురేష్,కొత్తపల్లి శ్రీనివాస్, సాంబయ్య, రమేష్, సింగరపు రమేష్, కుమారస్వామి,సమ్మెట వేణు,దశరతం, నాగరాజు,మామిడాల బాలు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ-నెక్కొండ

మల్లికార్జున స్వామి ధ్వజస్తంభ, గణపతి శివలింగం నందీశ్వరుడు, ఎల్లమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వరంగల్ జెడ్పీఫ్లోర్ లీడర్ పెద్దిస్వప్న హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, తాటిపల్లి శివకుమార్, దొనికల సారంగపాణి సర్పంచులు పింగిలి విజయ మోహన్ రెడ్డి, బక్కి రాజమ్మ సాంబయ్య, లింగాల విజయ వెంకన్న, స్వరూప రవి, హనుమంతరావు, యాదవ కుల పెద్దలు రెడ్డబోయిన బిక్షపతి, బెతి సాయిలు, బట్టు కొమరయ్య, దొనికి రవి, కత్తుల సదానందం, ఒగ్గు పూజారులు చెవ్వ రామస్వామి, బిక్షపతి, సారయ్య, రవి, యాలాద్రి, ఆలయ ఏర్పాటులకు సంబంధించిన పెద్దలు దాసరి సంపత్, కాడబోయిన కుమార్, గొల్లపల్లి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో ఎంపీయుపిఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగామారి పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం రాంచందర్ హాజరై మాట్లాడారు.విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు పొంది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం బోధనలో ప్రతిభను పరిచిన విద్యా ర్థులకు జ్ఞాపికాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, భానుప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరు : మండల ప్రజాపరిషత్ ఎర్రబెల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గణపతి నాయక్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘణంగా నిర్వహించారు. విద్యార్థులు హెచ్ఎంగా పటేల్‌జ్ఞాపక్ , ఎం ఈఓగా దస్తరి రాహుల్, డాక్టర్‌గా గజ్జెల్ల లాస్య వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎంసీ చైర్‌పర్సన్ స్వాతి, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పెద్ది శ్రీదేవి, కిశోరీ, వేంకటేశ్వర్లు, రాధిక విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండలంలోని తక్కల్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కాంప్లెక్స్ ఊరుగొండ హెచ్ఎం వై సత్యనారాయణ , ఎస్ఎంసి చైర్మన్ బండారి చిరంజీవి హాజరైనారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గా శ్లోక, ఎం.తేజశ్రీ ఎంఈఓగా, వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులుగా విద్యార్థులు నిర్వహించిన తీరు చాలా ఆకట్టుకునేలా ఉందని తరగతి గదిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న తీరును విద్యార్థులు గ్రహించారని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలనే విషయాన్ని విద్యార్థులు గ్రహించారని వై సత్యనారాయణ అన్నారు. ఎస్ఎంసి చైర్మన్ బండారు చిరంజీవి మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కు కషి చేస్తామని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించుటకు కషి చేస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులు బోధనా రంగంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

రోడ్డుపనులు వెంటనే పూర్తి చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం



గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ నుండి లక్ష్మీపురం వరకు గల రోడ్డును గత నాలుగేళ్ల క్రితం కొత్తగా రోడ్డువేస్తామని చెప్పి, ఉన్న రోడ్డు తీసేసి ఇన్నేళ్ల గడిచినా ఇంతవరకు రోడ్డు వేయలేదని వెంటనే రోడ్డు పనులను పూర్తి చేయాలని ఎంపీపీ భీమగాని సౌజన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మచ్చాపూర్ బస్టాండ్ సెంటర్లో వరంగల్ నర్సంపేట రహదారిపై నిరసన తెలిపేం దుకు వంటావార్పు కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అనంతారం, ఎలుకుర్తి, ఆరెపల్లె, మచ్చాపురం గ్రామస్తులు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.నాలుగు సంవత్సరాల నుండి గ్రామాలలోకి బస్సు రాక చాలామంది పిల్లలు కాలేజీలకు వెళ్లకుండా చదువు మానేసి ఇంట్లో ఉంటున్నారన్నారు. రోడ్డుపై వెళ్లాలంటే దుమ్ము లేస్తూ ఇబ్బందిగా మారిందని, వచ్చే పోయే వాళ్లకి యాక్సిడెంట్లు అవుతున్నాయన్నారు. కాంట్రాక్టర్ ను ఎన్నిసార్లు అడిగినా ఇదిగో అదిగో అని సమాధానమే తప్ప,రోడ్డు పనులు చేయడం లేదన్నారు. గతంలో కూడా నిరసన కార్యక్రమాలు రోడ్డుమీద చేసినప్ప టికీ స్పందన లేదన్నారు. మళ్లీ ఈరోజు మచ్చాపురం రోడ్డు మీద నాలుగు గ్రామాల ప్రజలు వంటావార్పు నిర్వహించడం జరిగిందన్నారు.

తహసీల్దార్ హామీతో విరమణ

కలెక్టర్ వచ్చేవరకు ఇక్కడి నుండి లేచేది లేదని ఎంపీపీ, మూడు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. విషయం తెలుసుకున్న గీసుగొండ తహసిల్దార్ ఎంపీపీకి ఫోన్ చేసి కలెక్టర్ దృష్టికి నేను తీసుకెళ్తానని, త్వరలో పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమం విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో మచ్చాపురం ఉపసర్పంచ్ అప్పని కరుణాకర్, వంచనగిరిఎంపీటీసీ రజిత సారంగం, కో-ఆప్షన్ నెంబర్ రహీం,ఎలుకుర్తి గ్రామపార్టీ అధ్యక్షుడు నల్ల సురేష్,ఆరేపల్లి గ్రామపార్టీ అధ్యక్షుడు శ్రీను,అనంతారం గ్రామం ఉపసర్పంచ్ రాంబాబు, గారంపల్లి రమేష్,రాజు,నరసయ్య, నరసింహ, శౌల,ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్రె రాజు, నాలుగు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బమ్మెర ఓరుగల్లు సాహిత్యానికి పుట్టినిల్లు

నవతెలంగాణ-హన్మకొండ



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో హనుమకొండలోని రామకృష్ణ పిరమిడ్ ధ్యాన కేంద్రంలో తెలంగాణ రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు నోముల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యంగ్య రచయిత హాస్య బ్రహ్మశంకర్ నారాయణ మాట్లాడుతూ బమ్మెర పోతన, దాశరథి లాంటి కవులకు పుట్టినిల్లు అయినా ఓరుగల్లు పోరాటాల గడ్డ అని అన్నారు. నిజాం రాజును ఎదిరించిన దాశరథి ధైర్యం యావత్ ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని, సాయుధ పోరాటానికి మార్గ దర్శకత్వం వహించిందని పేర్కొన్నారు. విద్వత్తుకు పుట్టినిల్లు అయిన తెలంగాణ ప్రజలు అదష్టవంతు లని ఇక్కడ ఉర్దూ, తెలుగు రెండుభాషలు రెండు కళ్ళుగా ఉన్నాయని ఆంధ్రకు చెందిన తనకు మా త్రం ఉర్దూ మాధుర్యాన్ని చవిచూసే అదష్టానికి నోచు కోలేదన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని లక్ష్మి ,వేముల మమత, ఎర్ర ప్రసూన, శ్రీమతి ఫాతిమా జహీరా, మాటేటి పురుషోత్తంరావు, కందకట్ల జనార్దన్, మొగ్గం సుమన్, స్వరూప రాణి తదితర పలువురు కవులు వివిధ సామాజిక అంశాలపై తాము రాసిన కవితలను గానం చేశారు. వెనిశెట్టి రవికుమార్ రాసిన "నేనెరిగిన శంకర్ నారాయణ " అనే గ్రంధాన్ని ఈ సభలో ఆవిష్కరించారు. పుస్తక రచయిత హాస్యబ్రహ్మ శంకర్ నారాయణతో తనకు గల అనుబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రముఖ జర్నలిస్టు రచయిత గోపగాని సప్తగిరి గౌడ్ మాట్లాడుతూ.. సాహిత్యం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని, కవులు రచయితలు స్తబ్దత వీడి నిరంతరం తమ రచనా సాంగత్యాన్ని కొనసాగిస్తూ సమాజానికి మార్గ నిర్దేశం చేయాలని సూచించారు.

ప్రముఖ హోమియో వైద్యులు, సామాజికవేత్త డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ సాహితీ సంస్థలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ జర్నలిస్టు పెరుమాండ్ల వెంకట్ మాట్లాడుతూ సాహితీ రంగంతో పరిచయం ఉన్న వ్యక్తులు జర్నలి జంలో రాణిస్తారని, రాయడాన్నిఅలవాటుగా మార్చుకుంటే ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించవచ్చన్నారు.

కార్యక్రమ నిర్వాహకులు రావుల రాజేశం మాట్లాడుతూ తెలంగాణలోని కవులను ప్రోత్సహిస్తామని, రాయగల సత్తా ఉన్న ప్రతి ఒక్కరికి తమ పత్రిక ద్వారా అవకాశం కల్పించడం కొరకే పరిమళం అనే పేజీని కేటాయించామని తెలిపారు.అనంతరం కవులు రచయితలకు శాలువాలు, ప్రశంసా పత్రాలు, షీల్డ్‌లు బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సాహితీ విమర్శకు లు పల్లేరు వీరస్వామి, పింగళి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బత్తిని చంద్రమౌళి, వేదాంతం శ్రీదేవి మరియు ప్రముఖ జర్నలిస్ట్ దేశబోయిన శ్రీనివాస్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం వరంగల్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్మిడి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి వారణాసి అంజనీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

సెరికల్చర్ నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొనకంటి రమేష్.

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం అన్ని శాఖలలో ఉద్యోగ నోటిఫికేషన్స్ విడుదల చేసి, పరీక్షల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ని ఏర్పాటు చేసి, వివిధ రకాల పోటీ పరీక్షలను నిర్వహించి, వివిధ రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం కోరింది, కానీ పరీక్ష పేపర్లను భద్రపరచడం మరిచి నిరుద్యోగుల జీవితాలతో టీఎస్పీఎస్సీ చెలగాటం ఆడుతుందని సెరికల్చర్ నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొనకంటి రమేష్ అన్నారు. ఈ సందర్భంగ నెక్కొండ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పొనకంటి రమేష్ మాట్లాడుతు టీఎస్పీఎస్సీ పకట్బందిగా భద్రపరిచిన పరీక్ష పేపర్లు ఎలా లీక్ అవుతాయని? వారి కనుసన్నల్లోనే పేపర్ లీక్ అయిందని? తీరా బయటికి వచ్చాక మాటలు మార్చారని అన్నారు. ఎంతోకాలంగా వివిధ రకాల పోటీ పరీక్షలకు నిరుద్యోగులు ప్రిపేర్ అవుతున్నారని, అప్పులు చేసి, తల్లిదండ్రుల ఒక్కో రూపాయి పోగుచేసి తమ కొడుకు, కూతురును కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు కట్టి చేర్పించారనీ, కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు, తల్లి దండ్రులకు పేపర్ లీకేజీ వ్యవహారంతో వారు మానసిక క్షోభకు గురౌతున్నారని, గ్రూప్ వన్, ఇంజనీరింగ్, వెటర్నరీ, గురుకుల పాఠశాలలో ప్రధాన చార్యుల వివిధ రకాల పోటీ పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే టీఎస్పీఎస్సీ చైర్మన్ ను భర్తరఫ్ చేసి, పేపర్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటు, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యేపై ఫిర్యాదు

నవతెలంగాణ-శాయంపేట

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి మానవత్వాన్ని, ఎమ్మెల్యే స్థాయిని మరిచిపోయి భారతీయ జనతా పార్టీ నాయకుల పైన వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం అమానుషమని పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి నాయకులపై అనుచిత వాక్యాలు చేసి దూషించిన నకిరేకల్ ఎమ్మెల్యే పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పురాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు మురళి, నాయకులు మల్లారెడ్డి, శేఖర్, సుమన్, లింగమూర్తి పాల్గొన్నారు.

నేతాజీ శిశుమందిర్‌లో సైన్స్ ఫేయిర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి నేతాజీ శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు అద్భుతమైన సైన్స్ ఫేయిర్ ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కరస్పాండేంట్ వలుస జ్ఞనేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సైన్స్ ఫేయిర్ ప్రదర్శనకు స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్‌తో పాటు గౌరవ అతిథులు ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, వీసం సురెందర్‌రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరి శంకర్‌లు విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలను తిలకించి వారి ప్రతిభను అభినందించారు. అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ప్రతి మనిషికి చదువే మూలమన్నారు. చదువుతోనే జ్ఞానమని ప్రతి ఒక్క విద్యార్థి చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. మంచి మేదాశక్తితో మానావాళికి ఉపయోగపడే ప్రదర్శనలు సైన్స్ ఫేయిర్ ద్వారా విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీస్తుందన్నారు. ఇలాంటి పరిశోదనలతో విద్యార్థులు మంచి సైంటిస్టులు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకుడు శీలం పథ్వీరాజ్, నాయకులు మారెపెల్లి రాంచంద్రా రెడ్డి, దీకొండ భిక్షపతి, పుల్ల రవి, ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవి, దయాకర్, భిక్షపతి, రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణతో ఉపాధి పొందాలి

నవతెలంగాణ-రాయపర్తి

కుట్టు మిషన్ శిక్షణ పూర్తయిందని వదిలేయకుండా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం నిర్వహించగా సోమవారం నాటికి ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి కషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు పొదుపుతో ఆర్థిక ప్రగతి సాధించాలని మహిళల అభివద్ధితోనే రాష్ట్రం ముందుకు పోతుందన్నారు. శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రంతో పాటు విలువ చేసే మిషన్ ను అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ తీసుకున్న మహిళలు ఉపాధి కొరకు వినియోగించు కోవాలని తద్వారా మిగతా వారికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, డీపీఓ భవాని, ఏపీఎం అశోక్, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ రాంనగర్లో మంగళవారం జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య విడుదల చేసిన ప్రెస్ నోట్ లో రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల అభివద్ధి కోసం 2017లో గొర్రెల పంపిణీ స్కీమును ప్రవేశపెట్టిందని మున్సిపాలిటీ కార్పొరేషన్ మేజర్ గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు అని తెలుపుతూ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలకు గొర్ల పంపిణీ స్కీము వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ అన్ని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం వలన దాని ఫలితంగా ప్రభుత్వం పట్టణ ప్రాంతాలకు గొర్ల పంపిణీ స్కీమును వర్తింపజేస్తూ 74 జీవో ప్రకటించిందన్నారు వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలోని 42 విలీన గ్రామాలు ఉండగా అందులో కార్పొరేషన్ ఎన్నికల ముందు అయినవోలు మండల్ సత్యం గార్డెన్‌లో గొల్ల కురుమల ఓట్ల కోసం ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో ఉన్న గ్రామాలకు ఒక్క ఎమ్మెల్యేకు 6 యూనిట్ల చొప్పున36 యూనిట్లు పంపిణీ చేసి ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత చేతులు దులుపుకుందని లింగయ్య అన్నారు రెండో విడత పంపిణీ కార్యక్రమంలో ఉనికిచెర్లకు 12 యూనిట్లు పంపిణీ చేసి గొర్ల పంపిణీ నీ ప్రభుత్వం మరిచి పోయింద నీ హనుమకొండ జిల్లాలో 370 మంది మిగిలి ఉన్నారు అని ఇందులో హసన్పర్తిలో290 మంది సింగారంలో 80 మంది అని ఇంకా వరంగల్ జిల్లాలో 540 మందిని ఎంపిక చేయాలి అని ఇందులో దేశాయిపేటలో320 మంది పగిడిపల్లిలో220 మంది గొల్ల కురుమలను లబ్ధిదారులుగా ఎంపిక చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ వస్తుందని లబ్ధిదారులను ఎంపిక చేయాలని అనేకసార్లు జిఎంపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల దష్టికి తీసుకపోవడం మూలంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని ప్రభుత్వానికి అధికారులు విన్నపించిన ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ (అనుమతి) ఇవ్వకపోవడంతో గొల్ల కురుమలు దినోత్సవంతో ప్రభుత్వం ఏప్రిల్ 14 నుండి గొర్ల పంపిణీ చేస్తామని ప్రకటించడంతో ఈ గ్రామాల్లో ఉన్న గొల్ల కురుమలు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గొర్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపిక కోసం అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆ గ్రామాల పరిధిలో ఉన్న గొర్ల కాపలను సమీకరించి ఎమ్మెల్యేల చొరవ తీసుకుని లబ్ధి దారులను ఎంపిక చేసే విధంగా కషి చేయాలని లింగయ్య అన్నారు లేకుంటే గొల్ల కురుమలను సమీకరించి ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కుంకుమేశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.50,730లు

నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయం హుండీ ఆదాయం 50 వేల 730 రూపాయలు వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల డివిజన్ దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో జనవరి 11 నుండి మార్చి 14 వరకు ఉండిలో పడిన కానుకలను లెక్కించగా మొత్తం నాణెముల ద్వారా 3240 రూపాయలతో పాటు ఆదాయం మొత్తం 50 730 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. గత సంవత్సరం పోలిస్తే ఈ సంవత్సరం ఆదాయం ఎక్కువగా వచ్చిందని అన్నారు. హుండీలో ప్రభుత్వ ముద్రించిన 20 రూపాయల నాణెము ఒకటి వచ్చిందన్నారు. కానుకనులను లెక్కించిన వారిలో పట్టణానికి చెందిన గందె శిరీష, భవాని ,హరిత, సుష్మ, వసంత, జయ, విజయలక్ష్మి ఆలయ పూజారి నాగభూషణ్ శర్మ, ఈవో వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.